విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శనివారం 20 సెప్టెంబరు 2025 8 పేజీలు

# వైద్య విద్య ప్రైవేటీకరణ ఆపాలి

- ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలుపై అసెంబ్లీలో చర్చించాలి
- రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.6400 కోట్లు విడుదల చేయాలి
- ఖాళీగా ఉన్న 3500కు పైగా ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలి
- ఏఐఎస్ఎఫ్ డిమాండ్

ఏలూరులో

కాకినాడలో

**విశాలాంధ్ర-నూజివీడు/కాకినాడ :** విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, వైద్య విద్య ప్రైవేటీకరణ ఆపాలని ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు డి. శివ కుమార్ డిమాండ్ చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, ఎన్నికలలో విద్యార్థులకు విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో చర్చించి వాటి పరిష్కారం కోసం మార్గం చూపాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా నూజివీడు, కాకినాడలో ధర్నా నిర్వహించారు. నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో శివ కుమార్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో విద్యార్థుల కష్టాలు తీరుస్తాం విద్యార్థులకు ఏ కష్టాలు కూడా ఉండవు వారికి అండగా నేనుంటానని హామీ ఇచ్చిన నారా లోకేష్ అవి అమలుపరచకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు. సూపర్ హిట్ సుపరిపాలన అంటూ సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ.6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన రూ.600 కోట్లు కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమైంది తప్ప ఏ ఒక విద్యార్థి ఖాతాలో జమ కాలేదన్నారు.వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని, పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే పద్ధతులలో పిపిపి విధానం తీసుకువచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్షలాగా ప్రైవేట్‌పరం చేస్తోందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3500కు పైగా ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఎం. క్రాంతికుమార్ మాట్లాడుతూ విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన ▶మిగతా 2లో..

## సస్పెండ్ ఉద్యోగుల విచారణలు త్వరితగతిన పూర్తి చేయాలి

### కలెక్టర్ కీర్తి చేకూరి

**విశాలాంధ్ర - తూర్పుగోదావరి :** క్రమశిక్షణ, తదితర కేసుల కారణంగా సస్పెండ్ అయిన ఉద్యోగులపై విచారణలు త్వరితగతిన పూర్తి చేసి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం బొమ్మూరు కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్. సమావేశ మందిరంలో ఉద్యోగుల సమస్యలు స్వీకరించడానికి నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో కలెక్టర్ కీర్తి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ సస్పెండ్ అయిన ఉద్యోగులకు సంబంధించిన విచారణలను త్వరితగతిన పూర్తి చేసి, శాఖాపరమైన తగిన శిక్షా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే కేసుల్లో ప్రధాన శిక్షలు, తక్కువ ప్రాముఖ్యత గల కేసుల్లో చిన్న శిక్షలు విధించాలని పేర్కొన్నారు. సస్పెండ్ అయిన ఉద్యోగులకు జీవన భత్యం (సబ్సిస్టెన్స్ అలవెన్స్) అందడం లేదని కొందరు చేసిన ఫిర్యాదులను పరిష్కరించే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అందరూ ఉద్యోగులకు ▶మిగతా 2లో..

## సోలార్ ప్లాంట్ల మంజూరులో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

### కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

**విశాలాంధ్ర - కాకినాడ :** పియం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన క్రింద రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్‌ల మంజూరు, గ్రౌండింగ్ ప్రక్రియను మరింత ముమ్మరం చేసి రాష్ట్రంలో కాకినాడ జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి బ్యాంకర్లు, జిల్లా అధికారులను కోరారు. శుక్రవారం బ్యాంకర్లు, జిల్లా అధికారులతో జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా సమితీ సమావేశాలు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధ్యక్షతన కలెక్టరేట్ కోర్టు హాలులో జరిగింది. సమావేశంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జూన్ మాసాంతానికి జిల్లాలో వివిధ రంగాలకు, ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకు రుణాల కల్పనను సమీక్షించి, తదుపరి త్రైమాసాలలో అనుసరించాల్సిన ప్రణాళికలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత జూన్ మాసాంతానికి జిల్లాలో వ్యవసాయ రంగంలో స్వల్పకాలిక రుణాలుగా రూ.1855 కోట్లు, టర్మ్, ఇన్ ఫ్రాస్ట్రక్టర్, యాన్సిలరీ రుణాలుగా 2,384 కోట్లు వెరసి 4,239 కోట్లు రుణాలను రైతులకు పంపిణీ చేసినట్టు తెలిపారు. రాష్ట్ర సగటుతో పోలిస్తే జిల్లాలో పంటరుణాల కల్పనలో కొంత వెనుకబాటు ఉందని, ▶మిగతా 2లో..

## పిల్లలకు నూరు శాతం ఆధార్ నమోదు చేయాలి

### కలెక్టర్ కె.వెట్రిసెల్వి

**విశాలాంధ్ర-ఏలూరు:** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం ఆధారు మానిటరింగు కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మండలాల వారీగా ఆధారు మానిటరింగు ప్రగతిని సమీక్షిస్తూ లక్ష్యాలు సాధించిన మండలాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. లోటు కనిపించిన మండలాలపై జిల్లా కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 192 ఆధారు సెంటర్లు ఉన్నాయని, అన్ని మండలాల్లో ఆధార్ ▶మిగతా 2లో..

## ఉర్దూ స్కూల్లో ఉర్దూయేతర ఉపాధ్యాయులు

- ఇబ్బందిపడుతున్న విద్యార్థులు
- ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన తల్లిదండ్రులు
- పాఠశాల హెడ్ మాస్టర్ పై కూడా ఫిర్యాదు
- చరిత్ర గల పాఠశాలపై ఉన్నతాధికారుల నిర్లక్ష్య వైఖరి

**విశాలాంధ్ర -కొవ్వూరు :** ఆ పాఠశాల 1938లో స్థాపించారు. భారత ప్రభుత్వంలో మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పేరిట రాజమండ్రి లక్ష్మివారం పేటలో ఏర్పడింది. ఇటీవల వరకు ఎంతోమంది ఉర్దూ విద్యార్థులను తీర్చిదిద్దిన ఆ పాఠశాలలో ఇప్పుడు ఉర్దూ పాఠాలు చెప్పేవారే కరువయ్యారు. ఇంతటి చరిత్ర గల ఈ పాఠశాలలో 2025 -26 సంవత్సరానికి గాను ఉపాధ్యాయుల బదిలీలలో భాగంగా ఆ పాఠశాలలో హెచ్‌ఎంతో కలిపి మొత్తం ఆరుగురు టీచర్లు ఉన్నారు. ఇంతమంది ఉన్నా ఉర్దూ మీడియం చెప్పే ఉపాధ్యాయులు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పలుమార్లు విద్యాశాఖ ఉన్నతాధికారులకు విన్నవించుకోవడంతో ఇటీవలే ఒక ఉర్దూ టీచర్‌ను డిప్యూటేషన్ పద్ధతిలో నియమించారు. 94 మంది విద్యార్థులు గల ఆ స్కూలులో ఉర్దూ చెప్పేవారు ఒక్కరే కావడం విశేషం. పూర్తిస్థాయిలో పాఠశాలలో ఉర్దూ టీచర్లను నియమించాలని విద్యార్థులు తల్లిదండ్రులు విద్యాశాఖ ఉన్నతాధికారికి ( డీఈవో) మొరపెట్టుకున్నారు. టీచర్ల నియామకం కేటాయింపు అధికారం ప్రభుత్వ పాఠశాల డైరెక్టర్‌కు మాత్రమే ఉందని అందువల్ల ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని డిఇఓ వాసుదేవరావు హామీ ▶మిగతా 2లో..

## మత్తు పదార్థాలపై నిఘా

### కలెక్టర్ చదలవాడ నాగరాణి

**విశాలాంధ్ర -భీమవరం:** జిల్లాలో ఎక్కడ గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వినియోగించకుండా ఎక్సైజ్ శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, మద్యం షాపులు, పర్మిట్ రూముల వద్ద నూరు శాతం ప్లాస్టిక్ నిషేధాన్ని వారం రోజుల్లోపుగా అమలు చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో ఎక్సైజ్ శాఖ ప్రగతిపై ఎక్సైజ్ సర్కిల్స్ వారీగా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యసాధనకు కృషి చేయాలని, మద్యం డిపోల నుండి ప్రతి లిక్కర్ షాపునకు మద్యం సరఫరా, అమ్మకాల ▶మిగతా 4లో..

## ఘనంగా తాపీ ధర్మారావు జయంతి

విశాలాంధ్ర-చింతలపూడి : చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడి, తెలుగు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తాపీ ధర్మారావు జయంతి సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసరావు తాపీ ధర్మారావు చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఒక గొప్ప సాహితీవేత్త, సమాజ శ్రేయోభిలాషి, సంస్కర్త అయిన తాపీ ధర్మారావు తెలుగు సాహిత్యంలో మహత్తరమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అన్నారు. ఆయన కేవలం రచయితగానే కాకుండా, సమాజవాద దృక్పథం కలిగిన ఆలోచకుడు అని వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్. జె .కె నరేంద్ర కుమార్ మాట్లాడుతూ సాహిత్యం ద్వారా సమాజాన్ని మేల్కొలిపి, అజ్ఞానాన్ని తొలగించి, సమానత్వం, న్యాయం, స్వాతంత్ర్యం అనే విలువలను ప్రజల్లో నాటారని కొనియాడారు. తెలుగు శాఖాధిపతి డాక్టర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయన రచనలు వాస్తవికత, సామాజిక చైతన్యం, విప్లవాత్మక ఆలోచనలు నింపుకున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా “మాలపల్లి” అనే ఆయన నవల తెలుగు సాహిత్య చరిత్రలో విప్లవాత్మక స్థానాన్ని సంపాదించింది అన్నారు. తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ బి. సరస్వతి మాట్లాడుతూ తాపీ ధర్మారావు నమ్మినది - సాహిత్యం కేవలం వినోదం కోసం కాదు, సమాజ మార్పునకు సాధనం కావాలని తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 23 నుంచి పిల్లలకు ఆధార్ మొబైల్ క్యాంపులు

విశాలాంధ్ర- పాలకోడేరు :పాలకోడేరు మండలంలో 0-6 సంవత్సరాల చిన్న పిల్లలకు రెండు విడతలుగా స్పెషల్ మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహించ నున్నట్టు ఎంపీడీవో వి. రెడ్డియ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. 23,24వ తేదీ లలో గ్రామ సచివాలయం కుముదవల్లి, గ్రామ సచివాలయం వేంద్రలోను 25, 26 తేదీలలో గ్రామ సచివాలయం శృంగ వృక్షం -1, గ్రామ సచివాలయం కోరుకొల్లు, గ్రామ సచివాలయం విస్సాకోడేరు -1 వద్ద జరుగుతాయన్నారు. సేవల గురించి సంబంధిత గ్రామ సచివాలయ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది చిన్నపిల్లల తల్లులకు తెలియజేసి ఆధార్ మొబైల్ క్యాంపులు సద్వినియోగపరుచుకునేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఆదేశాలు జారీ చేశారు.

## చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఫైబర్ కుర్చీల బహూకరణ

విశాలాంధ్ర-చింతలపూడి: చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు హయగ్రీవ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ యాజమాన్యం ఇరవై ప్లాస్టిక్ కుర్చీలను అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసరావు హయ గ్రీవ కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్.జె.కె. నరేంద్ర కుమార్, సీనియర్ అధ్యాపకులు వి.మదన్మోహన్‌రావు, హయగ్రీవ అధ్యాపకులు వాలియా తదితరులు పాల్గొన్నారు.

## బలుసుమూడిలో వైద్య పరీక్షలు

విశాలాంధ్ర -భీమవరం: బలుసుమూడి అర్బన్ హెల్త్ సెంటర్లో శుక్రవారం స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిన్న పిల్లలు, స్త్రీలు, గర్భవతులు, వివిధ రకాల రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో సుమారు 163 మంది పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ రమ్య అమూల్య, యు పి హెచ్ సి వైద్యులు డాక్టర్ కృష్ణ దుర్గ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నమోదు చేయాలి (1వ పేజీ తరువాయి)

సెంటర్లు, ఆధారు కిట్లు సమర్థవంతంగా పనిచేసేలా చూసి లక్ష్యాలను అధిగమించాలన్నారు. 0 -5 వరకు తప్పని సరిగా ఆధారు నమోదు చేయించాలని, 5- 7 వయస్సు వారికి చేతి వ్రేలిముద్రలు తీసుకోవాలని, 15- 17 వయస్సు వారికి బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని అన్నారు. తల్లికి వందనం, తదితర పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ మనమిత్ర యాప్ ద్వారా పౌరులకు అందేసేవలపై విస్తృతమైన ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దివ్యాంగులకు, వృద్ధులకు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి బయోమెట్రిక్ అప్డేట్ చేయించి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఆధారు రీజనల్ మేనేజరు ఏ.సత్యకళ, జెడ్పీ సిఈవో యం.శ్రీహరి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారి డాక్టర్ పి.జె.అమృతం, డిసి హెచ్ఎస్ డా.బి.పాల్ సతీష్ కుమార్, ఐసిడియస్ పిడి ఎ.శారద,యల్ డియం డి. నీలాద్రి,డియల్డివో ఎ. లక్ష్మీ,సంబంధిత అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## నిలపాలి (1వ పేజీ తరువాయి)

రానున్న త్రైమాసాల్లో పంటరుణాలను మరింత ముమ్మరం చేయా లని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో 26,220 మంది కౌలు రైతులకు ఇప్పటి వరకూ 121.40 కోట్లు పంటరుణాలు కల్పించి నట్టు తెలిపారు. ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు 2,325 కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగాలకు 102 కోట్లు రుణాలు పంపిణీ చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. జిల్లాలో వివిధ పథకాల క్రింద మంజూరు చేసిన రుణాలకు సంబంధించి తిరిగి వసూలు కాని 1674 కోట్లు మొత్తం నిరర్థక ఆస్తులుగా పేరుకుపోవడం పట్ల బ్యాంకర్లు వ్యక్తం చేసిన ఆందోళనపై స్పందిస్తూ, పథకాల వారిగా మొండి బకాయిల వివరాలు, కారణాల విశ్లేషణ తనకు అందజేయాలని, వాటి వసూళ్లకు అవసరమైన చర్యలను చేపడతామని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు భరోసా కల్పించారు. ఈ సమావేశంలో కమిటీల కన్వీనర్, యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ బిజిఆర్ నాయుడు, ఆర్బిఐ ఎల్డిఓ నవీన్, ఎల్డియం సిహెచ్ఎస్వి ప్రసాద్, వ్యవసాయశాఖ జెడి ఎన్.విజయకుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం జియం సిహెచ్ గణపతి, డిఆర్డిఏ పిడి జి. శ్రీనివాస్, మెప్మా పిడి ప్రియంవద, జిల్లా మత్స్య అధికారి వి. కృష్ణారావు, వివిధ బ్యాంకుల కో ఆర్డినేటర్లు, సోలార్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పూర్తి చేయాలి (1వ పేజీ తరువాయి)

సమానంగా పనులను కేటాయించాలని కలెక్టర్ సూచించారు. కొంతమంది ఉద్యోగులు ట్రెజరీ సంబంధిత సమస్యలను ప్రస్తావించగా, వాటిని పరిష్కరించడానికి చర్యలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మొత్తం 28 వినతులు స్వీకరించినట్టు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ సంఘం ప్రతినిధులు రెవెన్యూ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కంప్యూటర్ నిర్వాహకులు, ఎన్నికల నిర్వాహకులు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో చాలా తక్కువ వేతనాలతో పని చేస్తున్నారని, వీరిని దూర ప్రాంతాలకు బదిలీ చేయడం వల్ల ప్రయాణ వ్యయాలు పెరిగి జీవనోపాధి కష్టంగా మారిందని వివరించారు. జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు ఇచ్చినా, ఇంకా వారికి పోస్టింగులు ఇవ్వలేదని.. వెంటనే పోస్టింగులు ఇవ్వాలని కోరారు. మున్సిపల్, ఉపాధి హామీ, పంచాయతీ రాజ్, విద్య తదితర శాఖలకు చెందిన ఉద్యోగులు కూడా తమ సమస్యలను కలెక్టర్కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామమూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు, డ్వామా ప్రాజెక్టు అధికారి నాగమహేశ్వరరావు, సర్వే ఉప సంచాలకుడు బి. లక్ష్మీనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు (1వ పేజీ తరువాయి)

ఇచ్చారు.

**ప్రధానోపాధ్యాయురాలు తీరుపై కూడా ఫిర్యాదు**

ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తీరుపై విద్యార్థులు తల్లిదండ్రులు డీఈఓ కు, రాజమండ్రి త్రీ టౌన్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆమె విద్యార్థులను తీవ్రంగా కొట్టడం, దుర్భాషలాడుతోందని ఈ రెండు ఫిర్యాదుల్లోనూ పేర్కొన్నారు. దీనిపై స్పందించిన డిఈఓ వాసుదేవరావు తన కింద అధికారిని ఆ స్కూలుకి పంపించి విచారణ చేయించారు. పోలీసులైతే మాత్రం తమ ఫిర్యాదును తీసుకుని కాలయాపన చేస్తున్నారంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మరింత శ్రద్ధ తీసుకుని చరిత్ర గల ఆ పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయుల నియామకాన్ని చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ప్రైవేటీకరణ ఆపాలి (1వ పేజీ తరువాయి)

కార్యక్రమాలకు పిలుపునిచ్చి అనంతరం చలో సీఎం కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నూజివీడు నాయకులు సాయి ప్రసాద్, గోపి, సంతోష్, గణేష్, విష్ణు, చరణ్, శివ శంకర్, రవి, హర్షవర్ధన్, జస్వంత్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**కాకినాడలో** : కాకినాడ అంబేద్కర్ విగ్రహం విద్యార్థులు ధర్నా చేశారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ కాకినాడ జిల్లా కన్వీనర్ ముమ్మిడి సతీష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలను ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తామన్నారు. విద్యార్థుల ఉద్యమాన్ని ఈ ప్రభుత్వం తట్టుకోలేదని ఆయన హెచ్చరించారు. విద్య, వైద్య రంగాలను ప్రభుత్వ ఆధీనంలోనే నిర్వహించాలని, ఫీజు రియంబర్స్మెంట్స్ బకాయిలను తక్షణమే చెల్లించాలని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలకు నిధులు కేటాయించి తక్షణమే పూర్తి చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగులకు ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగా నిరుద్యోగ భృతిని తక్షణమే మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బన్నీ, సురేష్, రాజేష్, శ్రీనివాస్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో ఎస్బీఐ

విశాలాంధ్ర-లింగపాలెం: సామాజిక సేవలు చేయాలనే లక్ష్యంతో ఎస్బీఐ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రీజనల్ మేనేజర్ కాళిదాసు తెలిపారు. సామాజిక కార్యక్రమాలలో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి, బాలికల విద్యకు ప్రోత్సాహం అందిస్తున్నామని ఎస్బీఐ ఆర్ఎం వెల్లడించారు. ఏలూరు రీజనల్ పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఈయన తెలిపారు. దీనిలో భాగంగా ధర్మాజీగూడెం బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న పలువురు బాలికలకు బ్యాంకు తరపున సైకిళ్లు అందజేశారు. బాలికలు సమాజానికి మార్గదర్శకంగా ఉండేలా చిన్ననాటి నుంచి ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లాలని ఆర్ఎం సూచించారు. ఈకార్యక్రమంలో ఏలూరు రీజనల్ కార్యాలయం హెచ్ఆర్ఏ మనోజ్,స్థానిక ఎస్బీఐ మేనేజర్ రజనీకాంత్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుందరి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ధర్మాజీగూడెం సహకార సంఘ అభివృద్ధికి చర్యలు

విశాలాంధ్ర-లింగపాలెం: ధర్మాజీగూడెం సహకార సంఘ అభివృద్ధికి కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చైర్ పర్సన్ నిమ్మగడ్డ సుధా, సొసైటీ కార్యదర్శి ప్రకాశ రావు తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేసిన యూరియాను సక్రమంగా రైతులకు అందజేస్తున్నామని వివరించారు. ఇప్పటికి 57 టన్నుల యూరియాను 300 మందికి పైగా రైతులకు అందించినట్లు తెలిపారు. అవినీతికి తావు లేకుండా యూరియాను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముందుగానే ధాన్యాన్ని కొనుగోలు చేయాలనే లక్ష్యాన్ని పెట్టుకుని దాని కనుగుణంగా ముందుకు వెళు తున్నామని తెలిపారు. సహకార సంఘం పరిధిలో ఉన్న ధర్మాజీగూడెం, అయ్యప రాజుగూడెం, కలరాయన గూడెంతో పాటు ఈసారి టి.సి.హెచ్. ఆర్.పాలెం, కొనిజర్ల రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అనుమతులు వచ్చాయని అన్నారు. సహకార సంఘం పరిధిలో ఉన్న రైతుల అభిప్రాయాలతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని వీరు పేర్కొన్నారు.

## మహిళలు ప్రత్యేక వైద్య శిబిరాలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: మహిళలు ప్రత్యేక వైద్య శిబిరాలు వినియోగించుకోవాలని వైద్యాధికారిణి జె. కల్పనారాణి తెలిపారు. కేతవరం సబ్ హెల్త్ సెంటర్ పరిధిలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం టి నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కల్పనారాణి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి కల్పనా రాణి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలతోనే బలమైన కుటుంబ వ్యవస్థ ఏర్పడుతుందని తెలిపారు. మహిళలు పౌష్టికాహారం తీసుకుంటూ కుటుంబ సంక్షేమంపై పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేతవరం ఉప సర్పంచ్ భీమవరపు జగన్మోహనరావు, రాజుపోతేపల్లి ఎంపిటిసి బొడ్డపాటి రాంబాబు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి హెచ్ కె రాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ తనిఖీ

విశాలాంధ్ర -భీమవరం: ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్‌లో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలను కలెక్టర్ చదలవాడ నాగరాణి శుక్రవారం తనిఖీ చేశారు. గోడౌన్‌కు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు.

అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్ క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో ఎన్.వెంకటేశ్వర్లు, ఎలక్షన్ సెక్షన్ ఇంచార్జి సూపరింటెండెంట్ మాార్రావు సన్యాసిరావు, జనసేన పార్టీ తరపున బి.జయ శివ, కాంగ్రెస్ పార్టీ తరపున టి. వంశీ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వేంద్రలో పొలంబడి

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం వేంద్ర గ్రామంలో మండల వ్యవసాయ అధికారిణి బి. సంధ్య ఆధ్వర్యంలో రైతులకు పొలంబడి కార్యక్ర మాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భీమవరం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఎరువులు, పురుగు మందులు వినియోగించాల

న్నారు. మోతాదుకు మించి ఎరువులు, పురుగు మందులు వినియోగిస్తే పంటలకు మాత్రమే కాకుండా పర్యావరణానికి కూడా హానికరమని అన్నారు. ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన వివిధ రకాల కషాయాలు, వాటి పనితీరుపై రైతులకు వివరించి వాటి వలన నాణ్యమైన, ఆరోగ్యకరమైన దిగుబడులను సాధించవచ్చు అని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి బి. సంధ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## జాబ్ మేళలో 102 మంది ఎంపిక

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేబ్రోలు గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద శుక్రవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు

147 అభ్యర్థుల హాజరు కాగా 102 మందిని వివిధ కొలువులకు ఎంపిక చేసినట్లు ఏలూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎన్.జితేంద్ర బాబు తెలిపారు.ఈ జాబ్ మేళా లో 11 కంపెనీల ప్రతి నిధులు, గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్మెన్ ఎం.సుబ్రమణ్యం, జిల్లా ప్లేస్మెంట్ అధికారి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## సిటిఆర్ఐలో రైతులకు అవగాహన

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : పొగాకు సాగులో అధిక దిగుబడికి ఉత్తమ యాజమాన్య పద్ధతులను రైతులు పాటించాలని హెడ్ డాక్టర్ వైవి సుబ్బయ్య సూచించారు. శుక్రవారం జీలుగుమిల్లి ఎస్సీ ఉప ప్రణాళికలో భాగంగా రైతులకు పొగాకు విత్తనాలు, ట్రేలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు

రైతుల ఆదాయం పెంపొందించడానికి అనునిత్యం శాస్త్రవేత్తలు చేస్తున్న పరిశోధనలపై అవగాహనతో ఉండాలన్నారు. పొగాకు సాగులో యాంత్రీకరణ అభివృద్ధిని రైతులకు వివరించారు. సుమారు వందమంది అర్హులైన రైతులకు విత్తనాలు, ట్రేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టి. రమేష్, ఎ. ప్రభు, జి. శ్రీనివాసరావు, జివిఎమ్ అన్నపూర్ణ, బి. దుర్గారావు, టి. శ్రీనివాసరావు, ఇ. వీరభద్రరావు, పొగాకు రైతులు పాల్గొన్నారు.

## నూజివీడును ఎన్టీఆర్ జిల్లాలో కలపాలి

### న్యాయవాదుల నిరసన

విశాలాంధ్ర -నూజివీడు : నూజివీడును ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని కోరుతూ న్యాయవాదులు శుక్రవారం నూజివీడులో నిరసన తెలిపారు. స్థానిక కోర్టు ప్రాంగణం వద్ద నుండి మంత్రి కొలుసు పార్థసారథి క్యాంపు కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి అనంతరం ర్యాలీగా బయలుదేరారు. స్థానిక బస్టాండ్ వద్దకు రాగా నూజివీడు పోలీసులు క్యాంపు కార్యాలయం వద్దకు అనుమతి లేదంటూ న్యాయవాదులను అడ్డగించారు. దీంతో కొద్దిసేపు ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానిక చిన్న గాంధీ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద సంఘం నాయకులు మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని కోరుతూ ఎల క్షన్ల ముందు కూడా న్యాయవాదులు, ప్రజలు, పలువురు ప్రముఖులు ఎన్నో ఉద్యమాలు చేశామని ఎన్నికల సమయంలో నూజివీడు వచ్చిన అప్పటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

నూజివీడు ఎన్టీఆర్ జిల్లాలో కలుపుతామని బహిరంగ సభలో ప్రజల సమక్షంలో మాటిచ్చారని తెలిపారు ఇప్పటివరకు కలపలేదన్నారు. నూజివీడు నియోజకవర్గం ఎన్టీఆర్ జిల్లాలో కలిపే వరకు నిర్వహించేది లేదని పోలీసులను పెట్టి ఇలా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ ఉద్యమాన్ని ప్రజలతో కలిసి ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మన్నెం రమేష్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## హోం కంపోస్టింగ్‌పై దృష్టి సారించాలి

విశాలాంధ్ర -భీమవరం: హోం కంపోస్టింగ్, టెర్రస్ గార్డెన్‌పై ప్రజల్లో అవగాహన కలిగించాలని మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్రారెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ సేవ, స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కిచెన్, ఆహార వ్యర్థాల నుంచి జీవన ఎరువులు తయారీ విధానంపై శుక్రవారం ఎస్.హెచ్.జి, ఆర్పీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ హోం కంపోస్టు ద్వారా వచ్చిన కంపోస్ట్ ఎరువును ఏవిధంగా వినియోగించవచ్చో తెలిపారు. రోజు వారీ గృహాల్లో వచ్చే తడి వ్యర్థాలను కంపోస్టు ఎరువుగా మార్చుకుని మనకు అవసరమైన కూరగాయలను సేంద్రియ పద్ధతిలో పండించుకునే

విధానంపై కమిషనర్ వివరించారు. గృహ కంపోస్టుతో పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య రక్షణ రెండు కలుగుతాయని కమిషనర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో భాగంగా హోమ్ కంపోస్టింగ్ చేయడానికి రెండు బిన్నులను కమిషనర్ అందచేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఎ.రాంబాబు, మెప్మా సిఎంఎం డి.శివప్రసాద్ స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆర్పీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలి

### సర్వసభ్య సమావేశంలో విద్యాశాఖ అధికారుల వెల్లడి

విశాలాంధ్ర-లింగపాలెం: ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడంలో ప్రజా ప్రతినిధులు కీలక బాధ్యత తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రామారావు కోరారు. లింగపాలెం మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుం దన్నారు. వీటిని వినియోగించుకోవలసిన బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించడంలో ప్రజాప్రతి నిధులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. మండల పరిషత్ అధ్యక్షురాలు ముసురూరు వెంకట లక్ష్మి అధ్యక్షతన జరిగిన .సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.వెలుగు సీఏ లకు సంబంధించి సహచట్టంలో పలు ఆరోపణలు వస్తున్నాయని వీటిపై దర్యాప్తు జరుగుతుందని వెలుగు అధికారులు తెలిపారు. ములగలం పాడు సీఏ అవినీతికి పాల్పడినట్లు గ్రామ

మహిళా సభ్యులు ఆందోళన చేశారని దీనిపై విచారణ జరుగుతుందని సమావేశంలో వెల్లడించారు. వెలుగులో పథకం ద్వారా దాదాపు రూ 2.50 కోట్లు స్త్రీనిధి రుణాలు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఉపాధి హామీ పథకంలో పంచాయతీరాజ్ కు చెందిన రోడ్లను అభివృద్ధి చేయటానికి దాదాపు రూ3 కోట్లు మంజూరయ్యాయని పంచాయతీరాజ్ ఏఈ జగన్నాథరావు తెలిపారు. మండలం లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రాబిస్,పాము కాటు వ్యాక్సిన్ లు అందు బాటులో ఉన్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. సమావేశంలో ఇతర శాఖల పనితీరును వివరించారు. సమావేశంలో ఎంపీడీవో వాణి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మట్ట సురేష్, కర్లపూడి ఝాన్సీ, డిప్యూటీ ఎంపీడీవో సుందరి, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ జాతీయ మహాసభలకు కోనాల భీమారావు

విశాలాంధ్ర -తణుకు: ఈనెల 21వ తేదీ నుంచి 25వ తేదీ వరకు చండీఘర్‌లో జరుగుతున్న సీపీఐ 25వ జాతీయ మహాసభలకు పశ్చిమ గోదావరి జిల్లా నుంచి తాను ప్రతినిధిగా హాజరవుతున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు చెప్పారు. సీపీఐ జాతీయ మహాసభల్లో దేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు ముఖ్యంగా నరేంద్రమోడీ పాల

నలో ప్రశ్నార్థకంగా మారుతున్న రాజ్యాంగ స్వయంప్రతిపత్తి కలిగిన ఎన్నికల కమిషన్, న్యాయవ్యవస్థ, సీబీఐ, ఈడీ, లాంటి సంస్థల పనితీరు, మతోన్మాద విధానాలతో లౌకిక ప్రజాస్వామ్యానికి ముప్పు కలిగిస్తున్న,అప్రజాస్వామిక విధానాల పై పార్టీ జాతీయ మహాసభల్లో చర్చించి దేశవ్యాపిత పోరాట కార్యాచరణ రూపొందించనున్నట్టు భీమారావు చెప్పారు.

## చింతలపూడి కారాగారాన్ని పరిశీలించిన జూనియర్ సివిల్ జడ్జి

విశాలాంధ్ర-చింతలపూడి: చింతలపూడి మండల న్యాయ సేవ కమిటీ చైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధుబాబు శుక్రవారం కారాగారాన్ని పర్యవేక్షించి నిందితుల కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు

అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు అనారోగ్యంగా ఉన్నవారికి అందించే వైద్య సదుపాయాలు తదితర విషయాలు ముద్దాయిలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సలహాలు జైలు ముద్దాయిలకు అందించిన సహాయంపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు మాట్లాడుతూ అందరూ బాధ్యతగా పనిచేయాలని అన్నారు. అనంతరం వంటశాల స్టోర్ రూములను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగార పర్యవేక్షణాధికారి కృపానందం జైలు సిబ్బంది ,ప్యానల్ లాయర్ జి. విజయ రావు, పి ఎల్ వి బి నాగార్జునసాగర్ పాల్గొన్నారు.

## సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - కలిదిండి: సమతుల ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చునని పీహెచ్సీ వైద్యులు జి. ధీరజ్ కుమార్ తెలిపారు. శుక్రవారం కలిదిండి మండలం కొరుకొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పోషకాలతో

కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చునని అన్నారు. జీవనశైలిని బట్టి వచ్చే వ్యాధులు నివారించుటకు వ్యాయామాలు చేయాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు సమతుల ఆహారం ఆవశ్యకతను వివరించారు. మహిళలు ఆరోగ్య సాధికారతను సాధించుటకు రక్తపోటు, షుగర్ వ్యాధి నిర్ధారణ చేయించుకోవాలని సూచించారు. నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ గుర్తించుటకు ప్రాథమిక పరీక్షలు చేయించుకోవడం ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు. అర్హులైన వారికి పీ ఎం జె ఏ వై కార్డులు నమోదు చేస్తామన్నారు. గర్భిణీ స్త్రీలకు ఎంసీపీ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. 220 మందికి వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు అంకాల దుర్గాప్రసాద్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిట్టూరి రవీంద్ర, కోకా శ్రీనివాసరావు, చెన్నంశెట్టి మురళీకృష్ణ, వైద్య ఆరోగ్యశాఖ టీవీ రమణారావు, బి. మాధవి రాణి, బాలకృష్ణ, కవిత, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు దస్తావేజు లేఖరులు పెన్‌డౌన్

విశాలాంధ్ర -భీమవరం: 19, 20వ తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజుల లేఖర్లు పెన్ డౌన్ కార్యక్రమం చేస్తున్నందున ప్రజలు, కక్షిదారులు సహకరించాలని దస్తావేజు లేఖరుల సంఘం విజ్ఞప్తి చేసింది. శుక్రవారం భీమవరంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతున్న 2.0 కార్డ్ నూతన విధానాలతో ఆస్తులు రిజిస్ట్రేషన్లకు వచ్చే కక్షిదారులు, దస్తావేజుల లేఖర్లు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రభుత్వం కార్డ్ ప్రైమ్ 2.0లో టెక్నికల్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషను స్లాట్ బుక్ చేయాలంటే కక్షిదారులు ఓటిపిలు ఇవ్వవలసి ఉందని తద్వారా ఆధార్ కార్డులు లింక్ కాకపోవడంతో ఓటిపిలు రాక కక్షిదారులు, దస్తావేజుల లేఖర్లు చాల ఇబ్బంది పడుతున్నారని నాయకులు తెలిపారు. గతంలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు రాలేని మహిళలు, రోగులు సౌకర్యార్థం అటెండెన్స్ పద్ధతిలో సబ్ రిజిస్ట్రార్ సిబ్బంది ఇంటికి వచ్చి రిజిస్ట్రేషను చేసేవారని ఇప్పుడు ఆ పద్ధతి లేదన్నారు. కార్యక్రమంలో దస్తావేజుల లేఖర్లు గౌరవ అధ్యక్షులు పామర్తి వెంకట్రామయ్య, గారు, వేలూరి సుబ్రహ్మణ్య శర్మ, దేవు మల్లికార్జున రావు, అధ్యక్షులు నాగిడి విజయ సారధి, ఉమ్మడి జిల్లా సెక్రటరీ తాళ్ళూరి మధు, మేకా బ్రహ్మయ్య, మేకా నాగరాజు, సెక్రటరీ కపురు పృధ్వీ , ట్రెజరర్ గుండు హరిబాబు, గండ్రెడ్డి మధు, వీరగొట్టపు అప్పారావు, నడింపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-టి.నరసాపురం: ఫ్యాన్‌కు ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఈ ఘటనపై ఎస్ ఐ ఎం.జయబాబు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మక్కినవారిగూడెం గ్రామానికి చెందిన తెల్లమేకల సత్యనారాయణ (37)కు 14ఏళ్ళ క్రితం వివాహమైంది. తరచూ మద్యం తాగి వచ్చి భార్యతో గొడవ పడుతుండడంతో భార్య పలుమార్లు పుట్టింటికి వెళ్ళిపోయింది. గతంలో రెండు సార్లు ఆత్మహత్య కు పాల్పడ్డాడు. రెండు రోజుల క్రితం భార్యాభర్తలు గొడవపడి భార్య పుట్టింటికి వెళ్ళిపోవడంతో సత్యనారాయణ మద్యం తాగి తిరుగుతూ ఈనెల 19న ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బంధువులు గమనించి చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు. మృతుని తల్లి తెల్లమేకల వెంకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సమాచార హక్కు చట్టాన్ని తెలుసుకోవాలి

విశాలాంధ్ర-చింతలపూడి :ప్రతి ఒక్కరు రైతు సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు తెలుసుకోవాలని చింతల పూడి మండలం పోతునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎస్.ఎస్ .ఎన్ గాంధీ తెలిపారు. శుక్రవారం సమాచార హక్కు చట్టం అమలు పరచిన దినోత్సవం సందర్భంగా పోతునూరు సొసైటీలో సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు గాంధీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం ద్వారా సొసైటీ లో రైతులు ఎంత రుణం పొందారో,ఎంత చెల్లించాలి అన్న వివరాలు, ప్రభుత్వం రైతుల కోసం అందించే పథకాల గురించి తెలుసుకోవచ్చు అని గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రాగం రఘు , కె.వెంకటేశ్వరరావు,ఎంపిటిసి యం.కపూర్, పి.ఈశ్వరుడు,సిహెచ్ విష్ణు, ఆర్.సత్యనారాయణ, జి.వెంకటేశ్వర రావు, వెంకన్న, సత్యాలు, రమేష్, యం.శంకరం, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పొలంబడి

విశాలాంధ్ర-భీమడోలు: మండలంలోని పూళ్ళ గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. రైతులందరికీ వరిలో పాటించవలసిన మెళైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఎరువులు ఆవశ్యకత, నత్రజని భాస్వరం పొటాష్ వరి మొక్కకు ఏ విధంగా ఉపయోగపడతాయో తెలిపారు. ఈ మూడు ముఖ్య పోషకాలతో పాటు మొక్కకి ఇంకా అవసరమైన అనేక పోషకాలు భూమిలో నుంచి మొక్క తీసుకుంటుందని తెలిపారు. ఎరువులను అవసరం మేరకు మాత్రమే వాడాలని సూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేయండి

### జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ప్రజలు రోజువారీ జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ జిల్లా కలెక్టర్ వెట్రి సెల్విని కోరారు. శుక్రవారం ఏలూరులోని కలెక్టరేట్లో గల కలెక్టర్ ఛాంబర్ లో వెట్రి సెల్విని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ కలిసి పలు అంశాలపై చర్చించారు. ప్రజల నుండి అందిన సమస్యలు విశ్లేషించి నప్పుడు ఎక్కువ భాగం సమస్యలు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ఉన్నట్లు గుర్తించామని వివరించారు. ఏలూరులోని జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, వారి బంధువుల ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచు కుని వెయిటింగ్ హాల్స్ నిర్మించాల్సిన అవసరం గుర్తించామని దానిని స్థానిక ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య సహకారంతో త్వరలోనే నిర్మాణాలు చేపట్టి రోగులకు మరింత సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు. గత కొన్ని నెలలుగా జీతభత్యాలు అందక ఇబ్బందులు పడుతున్న సత్య సాయి త్రాగునీటి పథకం సిబ్బందికి రూ.2 కోట్లు ప్రభుత్వం ఇటీవలే విడుదల చేసినట్లు చైర్ పర్సన్ తెలిపారు. దీంతో సిబ్బందికి పెండి ంగ్‌లో ఉన్న జీతాల సమస్య పరిష్కారమైందని జెడ్పీ చైర్మన్ పద్మశ్రీ ప్రసాద్ కలెక్టర్ వివరించారు. ప్రజా సమస్యల పరిష్కార విషయంలో పరిపాలన పరంగా తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెట్రి సెల్వి హామీ ఇచ్చారు.

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర- ముసునూరు: తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీ స్త్రీలు, బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జగన్మోహన రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కాట్రె నిపాడు గ్రామంలో అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్‌రావు మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీ స్త్రీలు రక్తహీనతకు గురికాకుండా తీసుకోవాల్సిన పౌష్టికాహారం, వ్యక్తిగత శుభ్రత పట్ల అవగాహన కల్పించారు. స్థూలకాయం నివారణ, చక్కెర,నూనె వినియోగం తదితర అంశాలపై పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గద్దల సుహాసిని, ముసునూరు పి హెచ్ సి వైద్యురాలు షకీలా ఇవాంజెలిన్, అంగన్వాడీ టీచర్స్,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రైతులు ముందస్తు పిచికారీలు చేయవద్దు

విశాలాంధ్ర - గణపవరం: వరి పంటలపై రైతులు ముందస్తు పిచికారీలు చేయవద్దని గణపవరం మండల వ్యవసాయ అధికారి రాయుడు స్వతంత్ర ప్రసాద్ అన్నారు. శుక్రవారం గణపవరం మండలం వీరేశ్వర పురంలో పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడిన తర్వాత పలు సూచనలు చేసిన వ్యవసాయ అధికారి, ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయన్నారు. ఎవరు పురుగులు, తెగుళ్లు లేకుండా పురుగు మందులు తెగుళ్ళ మందులు పిచికారి చేయొద్దని హితవు పలికారు. దోమపోటుకు ముందస్తుగా పిచికారీలు చేస్తున్నారని అలా చేయవద్దని సూచించారు. ఇదే వాతావరణ పరిస్థితులు కొనసాగితే అత్యధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అడబాల రవిశంకర్, రైతులు గణపతి రమేష సుబ్బారావు గ్రామ వ్యవసాయ సహాయకులు జాబేజ్ పాల్గొన్నారు.

## నిఘా (1వ పేజీ తరువాయి)

వివరాలను పరిశీలించాలన్నారు. లిక్కర్ షాపు యజమానుల ఆర్డర్ ప్రకారం డిపోల నుండి మద్యం సకాలంలో సరఫరా అవుతుంది లేనిది పర్యవేక్షించాలన్నారు. మద్యం షాపుల వద్ద సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని, వాటర్ ప్యాకెట్లను నూరు శాతం నిషేధించాలని కలెక్టర్ ఆదేశించారు. భీమవరం పట్టణ సుందరీకరణలో భాగంగా వివిధ అభివృద్ధి, నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయని, భీమవరాన్ని ఒక డిగ్నిఫైడ్ పట్టణంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. పట్టణంలో ఎక్కడా అనధికార ప్రదేశాలలో లిక్కర్ వినియోగం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్, ఇన్‌చార్జి జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారి కె.వి నాగ ప్రభు కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.వి ప్రసాద్ రెడ్డి, అజయ్ కుమార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు కళ్యాణ్ చక్రవర్తి, బలరామరాజు, ఎం. శ్రీనివాసరావు, రాంబాబు, మణికంఠ రెడ్డి, స్వరాజ్యలక్ష్మి, సబ్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.


**DATE OF BIRTH CHANGE**

I, **GANASALA BABY**, W/o Ganasala Srinu, resident of D.No:3-49, Chakali Gudem, Chinanindra kolanu (V), Nidamarru (M), Eluru Dt., Pin-534198, Andhra Pradesh.I declare that my Date of Birth is **15-04-1981**, but my Date of Birth was wrongly mentioned as **15-04-1969** in my Passport No:**N1722268** instead of **15-04-1981.** So I request, the concerned authorities may be Re-correct my Date of Birth as **15-04-1981.**Hence after all my Documents and Correspondance will be continuing with my Date of Birth as 15-04-1981 for all practical purposes.


## ఏపీ నిట్‌లో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్), యాక్సిస్ బ్యాంక్ తాడేపల్లిగూడెం శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక నిట్ ప్రాంగణం లోని రవీంద్ర కళా భారతి ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించారు. స్వచ్ఛత హి సేవ, స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్, సఫాయి మిత్ర సురక్ష సివిర్ కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఆరోగ్యం ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబ మంతా ఆరోగ్యంగా ఉంటుందని చెప్పారు. అనంతరం మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ఇంపీరియల్ ఆసుపత్రి (భీమవరం) విజయశ్రీ (తాడేపల్లిగూడెం) ఆసుపత్రులకు చెందిన డాక్టర్లు శ్రావణి, దివ్య, నాగరాజు, రాహుల్, మారిశెట్టి కృష్ణతేజ, మారిశెట్టి నాగ ప్రవల్లిక బీపీ, షుగర్, ఈసిజి, జనరల్, దంత, కంటి పరీక్షలు నిర్వహించారు. మందులు, కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ కె. హిమబిందు, అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాసన్, యాక్సిస్ బ్యాంక్ తాడేపల్లిగూడెం శాఖ మేనేజర్ హేమంత్ కుమార్, సంతోష్ కుమార్, సురేష్, ప్రసాద్, ప్రవీణ్, శేఖర్, మార్కెటింగ్ డిప్యూటీ మేనేజర్ శ్రీహరి , సాస్ అసిస్టెంట్లు సంధ్యారాణి, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి కుళాయి పన్నులు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర - నరసాపురం : ఇంటి, కుళాయి పన్నులు వెంటనే చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య అన్నారు. బకాయిలు ఉన్న నివాసాలకు కుళాయిలు తొలగిస్తామన్నారు. పట్టణ పరిధిలో ఇంటి, కుళాయి చార్జీల వసూళ్లలో భాగంగా బకాయి ఉన్న ఆస్తులకు కుళాయిలు తొలగించు ప్రక్రియ శుక్రవారం ప్రారంభించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా స్థానిక 9వ వార్డులో బకాయి ఉన్న ఆస్తి కుళాయి తొలగించామన్నారు. ఆస్తి పన్ను చెల్లింపు దారులు వారు చెల్లించవలసిన ఇంటి, కుళాయి పన్నులు వెంటనే స్థానిక వార్డు సచివాలయాలు, మున్సిపల్ కార్యాలయంలో పన్నులు చెల్లించి రసీదు పొందాలని కమిషనర్ కోరారు.

## ప్రజాస్వామ్యానికి సమాచార హక్కు చట్టం ప్రాణవాయువు

విశాలాంధ్ర-టి నరసాపురం: ప్రజాస్వామ్యానికి సమాచార హక్కు చట్టం ప్రాణవాయువు వంటిదని సొసైటీ చైర్ పర్సన్లు శీలం సాయి వినయ్, అడపా నాగ రాజు తెలిపారు. మల్లు కుంట, మధ్యాహ్నపు వారిగూడెం సొసైటీల పరిధిలో నూజివీడు విభాగ సహకార అధికారి ఆదేశాల మేరకు ప్రజలకు సమాచార హక్కు చట్టం వినియోగంపై శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు ప్రతి భారతీయుడి హక్కు అన్నారు. సమాచార హక్కు చట్టం జవాబుదారీ తనానికి భరోసా అన్నారు. ఈ కార్యక్రమంలో సిఇఓలు కెవివి సత్యనారాయణ, భుజంగరావు, పర్సన్లు, పలువురు రైతులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో ట్యాంక్ వాచర్ మృతి

విశాలాంధ్ర -వీరవాసరం: వీరవాసరం గ్రామ పంచాయతీలో కాంట్రాక్టు పద్ధతిలో ట్యాంక్ వాచర్ గా పనిచేస్తున్న తాడిపత్రి తాతారావు (శిలువ)55) గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. స్వగ్రామం శృంగవృక్షం. ఈయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. గురువారం సాయంత్రం విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒకసారిగా గుండె నొప్పి రావడంతో స్నేహితుడి సహాయంతో హాస్పిటల్ కు వెళ్ళగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం భీమవరం వెళ్ళగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా వీరవాసరంలో పనిచేస్తూ అందరికి సుపరిచితుడుగా ఉంటూ గ్రామస్తుల మన్ననలు పొందారు. ఆయన మృతికి మాజీ సర్పంచ్ పీతల విక్టోరియా మహారాణి, సుబ్రహ్మణ్యం, బాలక్రిష్ణ, ప్రదీప్ తదితరులు శిలువ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ సర్పంచ్ వీరవల్లి రామకృష్ణ, సర్పంచ్ చికిలే మంగతాయారు, కార్యదర్శి లక్ష్మీ, సిబ్బంది, మద్దాల బాబి, కందుల సురేష్, నూకల కిరణ్, విశాలాంధ్ర విలేఖరి నరసింహారావు, ఇతర ప్రముఖులు నివాళులు అర్పించారు.

## న్యాయమూర్తిని కలసిన కలెక్టర్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా కోర్ట్ ఆవరణ లో తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత ను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందచేసారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ కీర్తి చేకూరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు డివిఎల్ఎస్ఏ చైర్మన్ శ్రీమతి గంధం సునీత గారిని కలిసిన సంధర్భంలో జిల్లాకు చెందిన పలు అంశాలపై చర్చించడం జరిగింది.

## కార్డు ప్రైమ్ 2.0 రద్దు చేయాలి

విశాలాంధ్ర - కోరుకొండ : కోరుకొండ మండలం ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్ 2.0 రద్దు చేసి పాతపద్ధతినే కొనసాగించాలని దస్తావేజు లేఖరులు డిమాండ్ చేశారు. దస్తావేజులేఖరుల సంఘం ఆధ్వర్యంలో కోరుకొండ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి పెన్‌డౌన్ చేపట్టారు. పలువురు దస్తావేజు లేఖర్లు, కక్షిదారులు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో అసౌకర్యం కల్గిస్తున్నారని విమర్శిం చారు. బుకింగ్, సంతకాలతో పనిలేకుండా ప్రభుత్వం కార్డు ప్రైమ్ పేరుతో కక్షిదారులు ఇబ్బందులు పడుతున్నారని. ఈ విధానం వల్ల ఆర్థికంగా నష్టపోతారని పాత పద్ధతిని కొనసాగించాలని ఓటిపి విధానంతో కక్షి దారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అదే విధంగా ఓటిపి వల్ల సైబర్ నేరగాళ్లు వల్ల తమ బ్యాంకు అకౌంట్లో డబ్బులు కూడా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్లాట్ బుకింగ్ కూడా యధావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలోపెదపాటి భీమరాజు జాజుల రాజా కోట చక్రధర్, పుణ్యమూర్తుల నరసింహారావు ప్రగల్లపాటి సోమరాజు ,ఎం గంగాధర అనదాసు శ్రీనివాస్ అడబాల సూర్యనారాయణ పెదిరెడ్డ జగదీష్ తక్కళ్లపల్లి శ్రీనివాస్ బి సాయి ఎం కృపానందం తదితర దస్తావేజు లేఖర్లు కక్షిదారులు పాల్గొన్నారు,

## రికార్డులు సక్రమంగా ఉండాలి

విశాలాంధ్ర - గోపాలపురం : ఎరువుల క్రయవిక్రయాలలో రికార్డులు సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు చేపడతామని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పై జి. మధుబాబు తెలిపారు. శుక్రవారం మండలంలో వ్యవసాయ శాఖ మరియు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. మండలం లోని చిట్యాల గ్రామంలోభవాని ఎంటర్ప్రైజెస్ ఎరువుల షాపులో తనిఖీలు నిర్వహించగా రికార్డులకు సరిపడు నిల్వలు ఉన్నట్లుగా గుర్తించారు. అనంతరం గోపాలపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబ డుతున్న ఎరువుల దుకాణంపై నిర్వహించిన దాడులలో ఎరువుల నిల్వల్లో వ్యత్యాసము ఉన్నట్లు గుర్తించారు. రూ. 15 లక్షల 38 వేల 100 విలువగల ఎరువులకు సరియైన రికార్డులు సక్రమంగా నిర్వహించని కారణంగా అమ్మకాలు నిలుపుదల చేయమని ఆదేశించారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అసిస్టెంట్ జియాలజిస్ట్ ఎస్ వి లక్ష్మీనారాయణ శివకుమార్ వ్యవసాయ అధికారి కే ఏసుబాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గేదెల మృత్యువాతపై అసెంబ్లీలో ముప్పిడి

విశాలాంధ్ర-తాళ్లపూడి : ఆంధ్రప్రదేశ్ వర్షాకాల రెండవ రోజు సమావేశాలలో కొవ్వూరు నియోజకవర్గం శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కొవ్వూరు నియోజకవర్గంలో పాడి రైతుల ఎదుర్కొంటున్న అంతు చిక్కని వ్యాధి తో మృతి చెందుతున్న గేదెలసమస్యను శాసన సమావేశంలో ప్రస్తావించారు. వివరాల్లోకి వెళితే గ్రామీణ ప్రాంతాల్లో సైతం పాడి వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపని పరిస్థితుల్లో కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామం లో రైతులంతా వ్యవసాయంతో పాటు పాడి వ్యవసాయంపై చిన్న, సన్న కారు రైతాంగం ఆధారపడి ఉన్నారని, ఇటీవల అక్కడ గేదెలుకు సోకిన వింత వ్యాధి వల్ల మృత్యువాత పడి రైతాంగం కుదేలవుతోందని, వారిని ఆదుకోవాలని, సంబంధిత వైద్యుల నియామకం చేయాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అసెంబ్లీలో తన గళాన్ని వినిపించారు. తాళ్లపూడి మండలం పెద్దేవంలో గేదెలు చనిపోవడానికి కారణం ఏమిటన్నది తెలియలేదని మరణాలు ఆగడం లేదని కొన్ని లక్షలు విలువైన పశువులు కళ్లెదుటే విగతజీవులుగా మారుతుండడంతో పశుపోషకులు ఆవేదనకు గురవుతున్నారని, ఎమ్మెల్యే అసెంబ్లీలో తెలియజేసారు. సంబంధిత మంత్రి వర్యులు అచ్చెన్నాయుడు దీనిపై స్పందించి తగు చర్యలు తీసుకొని పశు పోషకులను ఆదుకుంటామన్నారు.

## ఈ- పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర - సీతానగరం: రైతులకు ఖరీఫ్ సీజన్ ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని గౌరీ దేవి అన్నారు. ఈ సందర్భంగా గౌరీ దేవి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో ఈ పంట నమోదు సెప్టెంబర్ నెల చివరితో ముగుస్తుందని, ఈ పంట నమోదు తప్పని సరిగా మీ గ్రామాల్లో ఉన్న విఏ ఏలా ద్వారా చేయించుకోవాలని కోరారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రాదమిక అంచనా ప్రకారం 16వేల ఎకరాల్లో వివిధ పంటలను రైతులు సాగుచేస్తున్నారు అని అన్నారు. దీనిలో ఇప్పటివరకు 12105 ఎకరాలు అనగా 75 శాతం ఈ పంట నమోదు పూర్తి అయ్యింది అని అన్నారు. ఈ నమోదులో రఘుదేవపురం, చినకొండేపూడి, నాగంపల్లి గ్రామాలు ఈ పంట నమోదులో ముందు అంజలో ఉన్నాయన్నారు. అలాగే మండలంలో యూరియా మిర్తిపాడు 20, గ్రోమోర్ 73, ఐ జి పేట 10, వెదుళ్లపల్లి 12 టన్నుల చప్పున నిల్వలు ఉన్నాయి అని అన్నారు. యూరియా అమ్మకాల్లో రైతులకు ఎటువంటి నిబంధనలు పెట్టిన షాపుల యజమానుల పై కఠిన చర్యలు తీసుకుంటామని అని హెచ్చరించారు.

## స్వస్త్ నారీ- సశక్త్ అభియాన్

విశాలాంధ్ర- తాళ్లపూడి: ప్రతి తల్లి ఆరోగ్యవంతంగా ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వస్త్ నారి, సశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమం లో భాగంగా తాళ్లపూడి పి.ఎచ్.సి పరిధి లోని ప్రక్కిలంక గ్రామ పంచాయతీ వద్ద డా.హారిక గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని నాయకులు యాళ్ల బాబురావు, కందుల నాగులు ప్రారంభించారు. వారం రోజుల పాటు ప్రతి గ్రామంలోను ఈ వైద్య శిబిరాలు నిర్వహించి, మందులు అందచేస్తున్నట్లు డా.హారిక తెలిపారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్య కర్తలు, ఏ.ఎన్.ఎమ్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి

విశాలాంధ్ర- కొవ్వూరు : పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనం రూ. 26 వేలు అందించాలని కోరుతూ వీఆర్ఏలు రెండో రోజు కొవ్వూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద నినాదాలు చేస్తూ శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు వర్దనపు గంగయ్య మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు చెల్లిం చాలని నామినీలను వీఆర్ఏలుగా నియమించా లన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ టి సతీష్ కుమార్, కోశాధికారి కె సూర్యచంద్రరావు పలువురు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులకు నోటీసులు

విశాలాంధ్ర - సీతానగరం: వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిలిపివేయాలని అన్ని మెడికల్ కాలేజీల వద్ద చేపట్టబోయే నిరసనకు హాజరు కావద్దు అని సీతానగరం మండల వ్యాప్తంగా 15 మంది వైసీపీ నాయకులకు ఎస్ఐ డి రామ్ కుమార్ నోటీసులు జారీ చేశారు. మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పిలుపు మేరకు రాజమహేంద్రవరం మెడికల్ కాలేజ్ సందర్శన ప్రొటెస్ట్ కార్యక్రమానికి హాజరు అవుతారు అనే సమాచారం ఉన్నందున, మీకు ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా రాజమహేంద్రవరం మెడికల్ కాలేజ్ సెకండ్ ఇయర్ మెడికల్ స్టూడెంట్స్‌కు పరీక్షలు ఉన్నందున సదరు మీ ప్రోగ్రాంకను ఎటువంటి అనుమతులు లేనందున, రాజమహేంద్రవరం నందు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున సదరు కార్యక్రమానికి హాజరుకరాదు అని నోటీసు ఇవ్వడం జరిగింది. నోటీసులు అతిక్రమించి వెళ్లిన యెడల పోలీసు వారు తమపై తీసుకొను క్రిమినల్ చర్యలకు బాధ్యులు అవుతారు అని అన్నారు.

## దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్

విశాలాంధ్ర -కొవ్వూరు: మండలం కొవ్వూరు పట్టణ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధిలో గల దస్తావేజు లేఖర్లు కొవ్వూరు రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. రిజిస్ట్రేషన్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎం మాణికి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దస్తావేజు లేఖర్లు వినతిపత్రం అందజేశారు. దస్తావేజు లేఖర్లు సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఓటిపి, ఇతరత వ్యవహారము వలన ప్రజలకు తెలియకుండా కొన్ని ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉక్కుసూరి సత్యనారాయణ, వడ్డాది రాజబాబు, మల్లాది బాబ్జి, పలువురు దస్తావేజు లేఖర్లు పాల్గొన్నారు.

### దస్తావేజు లేఖరుల ధర్నా

విశాలాంధ్ర-తాళ్లపూడి : సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద గల రైటర్లు శుక్రవారం పెన్ డౌన్ పేరుతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఓ.టీ.పి విధానం పెట్టటం వల్ల రిజిస్ట్రేషన్ చేయించు కునేందుకు వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కార్డ్ ప్రేమ్2.0 విధానంలో సాఫ్ట్ వేర్ సాంకేతిక లోపం వల్ల రిజిస్ట్రేషన్స్ జాప్యం జరుగు తోందని, కొత్త ఓ.టీ.పి విధానం రద్దు చేయాలని రైటర్ల సంఘ అధ్యక్షులు గుండా రామకృష్ణ, డి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని రైటర్లు పాల్గొన్నారు.

## స్వస్త్ నారి - సశక్తి పరివార్ అభియాన్

విశాలాంధ్ర -కోరుకొండ : కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో దోసకా యలపల్లి పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వస్త్ నారి – సశక్తి పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరంలో ముఖ్య అతిథిగా జనసేన నాయకులు అడపా శ్రీనివాస్ , బూరుగు పూడి సొసైటీ చైర్మన్ కంటే నాగకేశ్వ రరావు, జనసేన నాయకులు కట్ట సూరిబాబు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడపా శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలం, సమాజాభివృద్ధికి పునాది అన్నారు. శుక్రవారం కోరుకొండ గ్రామంలో మహిళలకు ఉచితంగా రక్తం, షుగర్, బీపీ, క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ తదితర పరీక్షలు నిర్వ హించడం జరిగిందని చిన్నచిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే టెస్టులు చేయించు కోవాలన్నారు. మహిళా శక్తి బలపడితే కుటుం బం, సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్ర మంలో వైద్య సిబ్బంది గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దళిత రణభేరి ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నిడదవోలు : ఈనెల 24న విజయవాడలో జరిగే దళిత రణభేరి ధర్నాను జయప్రదం చేయాలని నియోజకవర్గం బీఎస్పి అధ్యక్షుడు బయ్యే మునీంద్ర పిలుపునిచ్చారు. నిడదవోలు బీఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి నియోజ కవర్గం అధ్యక్షుడు బయ్యే మునీంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దళిత రణభేరి కరపత్రాలను మునీంద్ర ఆవిష్కరిం చారు. మునీంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దళితులపై దాడులు జరుగుతు న్నాయని, దళితుల పక్షాన నిలబడి పోరాడే ఒకే ఒక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని బయ్యే మునీంద్ర అన్నారు. కూటమి ప్రభుత్వం ఈ17 నెలల కాలం లోనే దళితులపై అత్యధిక దాడులు చేసి జగన్ ను మించిపో యారాన్నారు. ఈ రాష్ట్రంలో దళి తులు తలుచు కుంటే ప్రభుత్వాలే మారి పోతా యానే అనే విషయం కూటమి నాయకులు గుర్తు పెట్టుకో వాలని బీఎస్పీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి రాజన్ బాబు, నెలపూరి రత్నాజీ, తలారి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్పీ పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర - కడియం : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సిఆర్పి) పోస్టులను భర్తీ చేయాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జయరాజు కోరారు. ఈమేరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కెఎస్ఎన్ తో కలిసి వినతి పత్రాన్ని సమగ్ర శిక్ష రాష్ట్ర అదనపు సంచాలకులు డాక్టర్ ఎంఆర్ ప్రసన్నకుమార్‌కు అందజేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో పనిచేస్తున్న ఎంఆర్సీ సిబ్బందికి సకాలంలో గౌరవవేతనం అందేలా చూడాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సాను కూలంగా స్పందించిన ప్రసన్నకుమార్ ఈ విషయాలను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## వెండి నాగాభరణం వితరణ

**విశాలాంధ్ర-దేవరపల్లి:** దేవరపల్లి మండలం కురుకూరులో శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం కురు కూరు గ్రామానికి చెందిన నీళ్ళు కొయ్యలమూడి శ్రీ రామచంద్ర రావు సుందర మాణిక్యవాణి దంపతుల కుమార్తె అల్లుడు పిన్నమనేని శ్రీధర్ సునీత దంపతులు శుక్రవారం ఆలయంలో జరిగిన కార్యక్రమాలలో రూ.3 లక్షల 50 వేల విలువచేసే వెండి నాగాభరణం ఆలయ ప్రధాన అర్చకులకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో శు క్రవారం ఉదయం విఘ్నేశ్వర పూజ పుణ్యాహ వాచనం నవగ్రహ మండపారాధన ప్రత్యేక పూజలు తదితర కార్యక్రమాలను సునీత నిర్వహిం చారు. ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటి కుర్తి సంతోష్ శర్మ వేద పండితులు పుల్లేటికుర్తి శ్రీకాంతశివాచార్య కొత్తలంక భగవాన్ శర్మ అభిషేకాలు ప్రత్యేక పూజలు నవగ్రహ మండపారాధన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కురుకూరు సొసైటీ అధ్యక్షుడు యలమాటి భాస్కరరావు, బేతిన వెంకట్రావు, కలగర రామారావు, మల్లెల శ్రీనివాసరావు, బండి సత్యనారాయణ, కొయ్యల మూడి శ్రీనివాసరావు, కలగర భూపతిరావు, కొయ్యలమూడి వేణు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు

**విశాలాంధ్ర - కరప :** కరప మండలం నడకుదురు గ్రామంలో శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. తడి పొడి చెత్త సేకరణ, ఎన్ డబ్ల్యు పిసి కేంద్రాల సందర్శన, స్వామిత్వ సర్వే, డోర్ టు డోర్ వేస్టేజ్ కలెక్షన్, డ్రింకింగ్ వాటర్ పరిశీలించి సూచనలు సలహాలు అందించారని డిప్యూటీ ఎంపీడీవో సలాది శ్రీనివాసరావు పేర్కొన్నారు. కొంగోడు గ్రామంలో జడ్పీ సీఈవో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు పేర్కొన్నారు. కొంగోడు గ్రామంలో తడి పొడి చెత్త నిర్వహణ, ఎన్‌డబ్ల్యు పిసి కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వారిజ, పి వీరభద్రరావు, సచివాలయ సిబ్బంది, యానిమేటర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## స్వస్థ్ నారి-సశక్తి పరివార్ అభియాన్

**విశాలాంధ్ర - కాజులూరు :** కాజులూరు మండలం చేదువాడ హైస్కూల్ పరిధిలో స్వస్థ నారి- సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఎంపీడీవో జే రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలు నిర్వహించి, ప్రజలకు క్యాన్సర్ స్కానింగ్, మధుమేహం, రక్తపోటు, ఇమ్యునైజేషన్ బిపి స్కానింగ్ ,రక్తదానం అవగాహన పరీక్షలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ వై సుప్రియ మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులకు గ్రామ ప్రజలకు హైజిన్, రక్తదానం, పోషణ వంటి అం శాలపై అవగాహన కల్పించారు. చేదవాడ సర్పంచ్ గంజా దేవి, రామచంద్రపురం ఏఎంసి డైరెక్టర్ రెడ్డి శేషారావు, టిడిపి బీసీ సెల్ ఉపాధ్యాయులు గుబ్బల నాగేంద్ర కుమార్, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

# పీపీపీ విధానాన్ని అడ్డుకుంటాం : మాజీ ఎంపీ

**విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ :** నాలుగవసారి ముఖ్యమంత్రి, 40ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు హయాంలో ఒక్కటంటే ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ తీసుకు రాలేదని మాజీ పార్లమెంట్ సభ్యులు వైఎస్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్‌రామ్ విమర్శించారు. జగన్ హయాంలో తెచ్చిన 17మెడికల్ కాలేజీలు తెస్తే, వాటిని ప్రయివేటు పరం చేయడం దారుణమన్నారు. వైఎస్సీపీ హయాంలో తెచ్చిన 17మెడికల్ కాలేజీలను పిపిపి పేరుతొ ప్రైవేటు పరం చేయాలని చంద్రబాబు చూస్తున్న నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఛలో మెడికల్ కాలేజీ పేరిట శుక్రవారం ఉదయం క్వారీ మార్కెట్ సెంటర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పార్లమెంట్ భవన్ వద్ద నుండి మెడికల్ కాలేజీ వరకు శాంతియుత నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని భరత్ ప్రకటించిన సంగతి తెల్సిందే. యితే ముందుగానే పోలీసులు భరత్ నివాసానికి చేరుకొని అడ్డగించారు. అప్పటికే చేరుకున్న చందన నాగేశ్వర్, ఇతర నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి భరత్ ముందుకు కదిలే ప్రయత్నం చేసారు. వెళ్ళడానికి వీలులేదని, అనుమతి లేదని పోలీసులు స్పష్టంచేయడంతో చంద్రబాబు నిరంకుశ వైఖరి నశించాలి, జై జగన్ అంటూ పార్టీ శ్రేణులతో కలిసి భరత్ నినదించారు. ఈనేపథ్యంలో భరత్ మీడియాతో మాట్లాడుతూ ఈవిధంగా అడ్డుకోవడం చంద్రబాబు నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రానికి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకురావడం చరిత్రలో సువర్ణధ్యాయమన్నారు. అయితే వీటిని చంద్రబాబు ప్రయివేటు పరం చేస్తున్నారని విమర్శించారు. కోవిడ్ సమయంలో కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ ఎన్నోవేలమంది ప్రాణాలు కాపాడిందని భరత్ ప్రస్తావించారు. గవర్నమెంట్ మెడికల్ కాలేజీ అనేది పేదప్రజలకు ఒక వరమన్నారు. దీనిని కాలరాయడం దారుణమన్నారు. అంచనా ప్రకారం రూ.8, 300 కోట్లు అంటున్నారు కదా, ఈ 16నెలల్లో 2లక్షల కోట్ల రూపాయల అప్పుచేసినపుడు, అందులో కనీసం 3శాతం ఇందుకోసం వాడితే, ఈపాటికి ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పూర్తయ్యేవి కదా అని భరత్ ప్రశ్నించారు. ఒక్క మెడికల్ కాలేజీ కూడా పూర్తికాలేదని చంద్రబాబు అంటున్నారని, అయితే విద్యార్థుల పరీక్షలు జరుగుతున్నందున వారికి ఆటంకం కలుగుతుందని, అందుకే కాలేజీ వద్దకు వెళ్ళొద్దని పోలీసులు నోటీసులో పేర్కొన్నారని ఆయన నోటీసు చూపించారు. మరి ఎవరు అబద్ధం ఆడినట్టు అని ఆయన ప్రశ్నించారు. పేదప్రజలకు వైద్యం అందకుండా, వాళ్ళను చదువుకోనివ్వకుండా చేయడం దారుణామన్నారు. ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకుండా దానిని కూడా అడ్డుకునే విధంగా వ్యవహరించడం శోచనీయమన్నారు.

## మహిళల ఆరోగ్యమే లక్ష్యం

**విశాలాంధ్ర - కాకినాడ :** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం శక్తివంతంగా ఉంటుందని, బలమైన కుటుంబం బలమైన దేశానికి పునాది అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'స్వస్థ నారీ సశక్త పరివార్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా, కరప మండలం గురజనాపల్లిలో మహిళల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని స్థానిక నాయకులు పబ్బినీడి వెంకటకృష్ణ, మామిడాల వెంకటేష్, శర్మ, మాజీ సర్పంచ్ పంపన కన్నారావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చప్పిడి వెంకటేశ్వరరావు, పెంకే శ్రీనివాస్ బాబా మాట్లాడుతూ, పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రధాని మోదీ, మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. అక్టోబర్ 2 వరకు ఈ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయని ఐసీడీఎస్ సీడీపీఓ వై లక్ష్మి వివరించారు. మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.ఈ ఆరోగ్య శిబిరంలో కరప పీహెచ్సీ వైద్యులు డాక్టర్ వి ఏంజలీన్, డాక్టర్ సయ్యద్ ఖతీజా సత్తారి అఫ్రోజ్ మహిళలకు బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బండారు మురళి, దేవు వెంకటేశ్వరరావు, ముద్రగడ్డ రమేష్, చీపురుపల్లి జయేంద్రబాబు, కోన వెంకటలక్ష్మి, గ్రామసర్పంచ్ అనసూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు వై. వీరవేణి, గ్రామకార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి చైర్మన్‌గా ముదునూరి

**విశాలాంధ్ర - ఆత్రేయపురం :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్‌గా ఆత్రేయపురం గ్రామానికి చెందిన ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్ను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకంతో కొత్తపేట నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలు, నాయకులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. 2019 నుండి 2024 వరకు తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్న కష్టకాలంలో కూడా పార్టీ పతాకాన్ని ఎగురవేస్తూ, గ్రామాల్లో ఐక్యతకు కృషి చేసి, పార్టీ బలోపేతానికి వెంకటరాజు విశేషంగా శ్రమించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, గ్రామీణాభివృద్ధితో పాటు వాడపల్లి ఆలయ అభివృద్ధికి, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి వెంకటరాజు విశేష కృషి చేస్తున్నారు. ఆలయంలో క్యూలైన్లు, లడ్డు కౌంటర్లు, భక్తుల రద్దీకి అనుగుణంగా సదుపాయాల మెరుగుదలలో ఆయన తీసుకున్న చర్యలు విశేష ప్రశంసలు పొందాయి. తెలుగుదేశం పార్టీ ఐదు దేవస్థానాలకు చైర్మన్లను నియమించగా, వాటిలో ఒకటిగా వాడపల్లి దేవస్థానం చైర్మన్‌గా ముదునూరి వెంకటరాజు ఎంపిక కావడం విశేషంగా చెప్పుకోవాలి. ఈ నియామకంపై కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు "పార్టీకి చేసిన సేవలకు గౌరవం దక్కింది" అంటూ సంతోషం వ్యక్తం చేశారు.

## ఆధునిక తెలుగు సాహిత్య ప్రతిభా సంపన్నుడు మహాకవి బోయి భీమన్న

**విశాలాంధ్ర - మండపేట :** ఆధునిక తెలుగు సాహిత్య ప్రతిభా సంపన్నుడు మహాకవి డాక్టర్ బోయి భీమన్న అని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర పర్యావరణం విభాగం కో కన్వీనర్, సీనియర్ జర్నలిస్టు చిలుకూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మహాకవి పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ బోయి భీమన్న 111వ జయంతిని మండలంలోని ద్వారపూడి మదర్ అసోసియేషన్ ఆఫ్ అవేర్నెస్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. అభ్యుదయ రచయితల సంఘం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని భీమన్న చిత్రపటానికి అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు గండి స్వామి ప్రసాద్, శ్రీనివాసరావులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. స్వామిప్రసాద్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అనునిత్యం, స్వాతంత్ర విప్లవ జ్వాలగా ప్రభవించిన దార్శనికుడు, ప్రగాఢమైన వైవిధ్య భరితమైన తన రచనలతో సామాజిక పునర్నిర్మాణానికి భీమన్న వినూత్న తాత్విక చైతన్యాన్ని అందించారని పేర్కొన్నారు. ప్రముఖ కవులు బండారు రాము, తూలూరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం ఎంపీడీవోగా వర్మ



**విశాలాంధ్ర - ఏలేశ్వరం :** ఏలేశ్వరం ఎంపీడీవోగా సిహెచ్ రవికుమార్ వర్మ నియమితు లయ్యారు. ప్రస్తుతం ఏలేశ్వరం ఇంచార్జ్ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ఏవి సూర్యనారాయణ పదోన్నతిపై పెద్దాపురం బదిలీపై వెళ్లారు. వర్మ అనకాపల్లి జిల్లా పాయకరావుపేట ఏఓగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై ఏలేశ్వరం ఎంపీడీవోగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, సిబ్బంది సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## ఆకుముడత పురుగు నివారణపై చర్యలు

**విశాలాంధ్ర - తాళ్లరేవు :** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పి మల్లవరం పంచాయతీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పొలంబడి కార్యక్రమం ఆరవవారం మండల వ్యవసాయ అధికారి ఎన్ ప్రశాంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పంటలో ఆకుముడత పురుగు నివారణ చర్యలు వివరించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలను కృషి అమృత్ గోఆధారిత ప్రకృతి వ్యవసాయ క్షేత్రం రైతు ధూళిపూడి వెంకటరమణ వివరించారు. రైతులకు కుజీపటాలియాతో తయారు చేసిన అల్పాహారాన్ని పెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంపన రామకృష్ణ, రైతులు దడాల బుజ్జిబాబు, మద్దింశెట్టి బద్రి, దడాల సత్తి కొండ, మొగలితుర్తి నాగేంద్రరావు, నాగరాజు, చంటిబాబు, నాగార్జున, పాపారావు, వ్యవసాయ విస్తరణ అధికారి గౌతమి, సిబ్బంది ప్రియాంక, తేజేశ్వరి, అజయ్, ఎపిసియస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య శిబిరం ప్రారంభం

**విశాలాంధ్ర - మామిడికుదురు :** స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ- సశక్తి పరివార్ అభియాన్ పేరుతో ఏర్పాటైన వైద్య శిబిరాన్ని మామిడికుదురు పీఏసీ ఎస్ చైర్మన్ ఈలి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాలు కోసం ఈ శిబిరాలు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు నుండి ప్రతీ గ్రామంలో నిర్వహిస్తున్నారని మహిళలు శారీరకంగా, మానసికంగా బలంగా ఉంటే ఆ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని మహిళలు ఆరోగ్య పరిరక్షణ, పౌష్టికాహారం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. వైద్యాధికారులు, వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించారు. నగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా జాన్ లెవి, డా జి ప్రసాద్, ఆయుర్వేద వైద్యాధికారిణి కె కనకదుర్గ, సూపరిండెంట్ బీ నరసింహ రావు, నాయకులు మెండా ఆదినారాయణ, అప్పన రామకృష్ణ, మట్టా సత్తిబాబు, సాపే కాశీ, వర్ధినేని వెంకట రామయ్య, ఖైరశెట్టి దుర్గా రామకృష్ణ, కాట్రేనిపాడు నాగేంద్ర, కంచి రాఘవేంద్ర రావు, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర - కొత్తపేట : మహిళలు అందరూ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఎంతో ఖర్చుతో కూడుకున్న పరీక్షలన్నీ స్వస్థ్ నారి -సశక్తి పరివార్ పథకంలో ఉచితంగా చేస్తారని సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు తెలిపారు. ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న స్వస్థ్ నారి-సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం కొత్తపేట న్యూ బ్యాంకు కాలనీ సచివాలయంలో వైద్యాధికారులు ఆశావర్కర్ల పర్యవేక్షణలో జరిగింది. ఐసీడీఎస్, సీడీపీవో ఎ జయలక్ష్మి ఆదేశాలమేరకు వైద్యాధికారులు మాట్లాడుతూ ఈ స్వస్థ్ నారి- సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ద్వారా మహిళలకు వచ్చే అనేక ఆరోగ్యసమస్యలు ప్రారంభ దశలోనే గుర్తించే అనేక పరీక్షలు చేస్తారని తద్వారా క్యాన్సర్ లాంటి మహమ్మారి రోగాలను ముందుగా గుర్తించి తద్వారా మహిళలకు అందాల్సినటువంటి వైద్యం అనేది ప్రారంభించవచ్చుని 9 సంవత్సరాల బాలికల నుంచి పెద్ద వయసులో ఉన్న వారికి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విళ్ల మారుతి ప్రసాద్, కంఠంశెట్టి శ్రీనివాస్, పాలూరి సత్యానందం, బీర ఇస్సాక్, దేవపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ యాల్లావారి స్ట్రీట్‌లో AIMS High School విద్యార్థినీ, విద్యార్థులకు, తల్లి తండ్రులకు స్కూల్ స్టాఫ్‌కు అవగాహన కల్పించినారు. ట్రాఫిక్ రూల్స్ పై అవగాహనలో భాగంగా మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ఈ విషయమై తమ కుటుంబ సభ్యులకు మరియు తల్లి తండ్రులకు తెలియజేయాలని, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వలన జరుగు ప్రమాదములు గురించి, జీబ్రా లైన్స్ లేని ప్రదేశములలో రోడ్డును ఏవిధంగా దాటాలి, ట్రాఫిక్ ఆశ్రయం వలన ఉపయోగములు, ఆటోలలో పరిమితికి మించి ఎక్కువ మంది ఆటోలలో ప్రయాణించరాదని, ఆటోలలో వెనుకవైపు, ఆటో డ్రైవర్‌కి ఇరువైపులా కూర్చోరాదని, బస్సులలో ఫుట్‌పాత్ ప్రయాణం చేయరాదన్నారు. వాహనములను అతి వేగంగా నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్‌రైన చీ రమేష్, SI శంకర్‌రావు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ క్షయ నిర్మూలన

విశాలాంధ్ర - కరప : కరప మండలం వేలంగి గ్రామంలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని డాక్టర్ శ్రీనివాస నాయక్ పేర్కొన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి టిబి వ్యాధి బారిన పడిన రోగులను గుర్తించి వారికి కళ్ల పరీక్షలు టీబీ వ్యాధి నిర్ధారణ ఉన్న వారిని గుర్తించి వారికి తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

# సమస్యల పరిష్కారానికి సహకారం : జేసీ

విశాలాంధ్ర - అమలాపురం : ఉద్యోగుల విధులు నిర్వహణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అన్ని విధాల సహకారం అందించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి రెవెన్యూ పౌర సరఫరాల ఉద్యోగులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన రెవెన్యూ కేర్ ఓపెన్ హౌస్ గ్రీవెన్స్‌లో సుమారు 6 మంది ఉద్యోగులు తమ సమస్యలను జాయింట్ కలెక్టర్‌కి వ్రాత పూర్వకంగా అందించారు. వీటిలో ప్రధానంగా ఇంటింటి సర్వేలు, ఇతర పనుల నుంచి విముక్తి కల్పించాలని, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను మాతృశాఖలకు అప్పగించాలని, సమయపాలన లేని ఒత్తిడితో కూడిన విధుల నుంచి విముక్తి కల్పించాలని, కార్యాలయ పనివేళలు పాటించకుండా వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించడం, సెలవులు, పండుగ, ఆదివారాలలో బలవంతంగా విధులు చేస్తున్నారన్నారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల నోష్నల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు స్టేషన్ సీనియారిటీ ఆధారంగా పారదర్శక బదిలీలు జరిగే ప్రత్యేక విధానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేయాలన్నారు. 2022లో ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించిన వాహనాల ఇందన ఖర్చులు రూ.1,40,000 బకాయిని వీఆర్వోలకు తిరిగి ఇప్పించాలని కోరారు. మరొక డీసీఎంఎస్ కాంట్రాక్టు ఉద్యోగి తమ సర్వీసులు ఏడాది పాటు పొడిగించాలని కోరారు.

స్వస్థ్ నారి-సశక్తి పరివార్ అభియాన్

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం మల్లేపల్లిలో స్వస్థ నారి-సశక్తి పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరం గండేపల్లి వైద్యాధికారి నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామసర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి గంగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలం, సమాజాభివృద్ధికి పునాది అన్నారు. డాక్టర్ నరేష్ మాట్లాడుతూ గ్రామంలో మహిళలకు ఉచితంగా రక్తం, షుగర్, బీపీ, క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ తదితర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేంద్ర, సిహెచ్ఓ శర్మ, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ప్రైమ్ 2.0 ఓటిపి విధానం రద్దు చేయాలి

విశాలాంధ్ర - రాజోలు : రిజిస్ట్రేషన్ శాఖలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0 ఓటిపి విధానాన్ని రద్దు చేయాలని రాజోలు దస్తావేజు లేఖర్లు శుక్రవారం పెన్ డౌన్ నిర్వహించారు. రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో క్రయ, విక్రయ దారుల డేటా సబ్ మీట్‌లో ఓటీపీ విధానం వల్ల ఎన్నో సమస్యలు వస్తున్నాయన్నారు. ఆప్షన్ సబ్ మీట్‌లో ఓటీపీతో సంబంధం లేకుండా మాన్యువల్‌గా చేసుకునే వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు కదలి వెంకటరమణ, కాశీబట్ల రాజ గోపాలం, అడబాల ప్రభాకరరావు, మంచికంటి సత్తిబాబు, దేవళ్ల బాలాజీ, మండేలా సుబ్బారావు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - పెద్దాపురం : గ్రామ రెవెన్యూ సహాయ అధికారులు (వీఆర్ఏ)ల సమస్యలను కూటమి ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని లేని పక్షంలో శాంతియుత ధర్నాను మరింత ఆందోళన చేపడతామని పెద్దాపురం వీఆర్ఏల "నాయకులు దువ్వా వీరబాబు, రామలింగేశ్వరరావు, చింతపల్లి సాయిభువన్ అన్నారు. రాష్ట్ర యూనియన్ పిలుపులో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం రెండవ రోజు పెద్దాపురం వీఆర్ఏ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయ్యాలన్నారు. 20న పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయం, 21న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద శాంతియుద్ధ ధర్నా కార్యక్రమం చేపడుతున్నారు. నూకతట్టు వెంకటరమణ గంపల వీరబాబు, గొర్ల సత్యవేణి, షేక్ బీబీ, గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

వీఆర్ఏలు నిరసన

విశాలాంధ్ర - రాజోలు : పలు డిమాండ్ల పరిష్కారం కోరుతూ వీఆర్ఏలు రెండవ రోజు శుక్రవారం రాజోలు తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ధర్నా చేశారు. ఈ నిరసన దీక్షకు మండలంలోని పలువురు వీఆర్వోలు మద్దతు తెలిపారు. పే స్కేలును అమలు చేయాలని, నామినీలను వీఆర్ఏలుగా నియమించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం తహశీల్దార్ భాస్కర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దారపురెడ్డి వీరభద్రం, సోడదాసు సునీల్ రాజ్, ఉల్లూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

## నగదు కోసం కూటమి ప్రభుత్వం కక్కుర్తి : వైసీపీ

విశాలాంధ్ర - పిఠాపురం : రాష్ట్రంలో పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునే అవకాశాలు లేకుండా కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల్ని ప్రైవేటుపరం చేస్తోందని, డబ్బుకోసం ఈ పాలకులు కక్కుర్తి పడుతూ ఉన్నత చదువులు చదవాలనే పేద విద్యార్థుల ఆశలను, ఆశయాన్ని తుంచేస్తున్నారని మాజీ ఎంపీ, వైఎస్ఆర్‌పీపీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ వంగా గీతావిశ్వనాథ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైసీపీ చేపట్టిన ఛలో మెడికల్ కాలేజ్ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వద్దకు వంగా గీతావిశ్వనాథ్ ఆధ్వర్యంలో పిఠాపురం నుంచి పార్టీ శ్రేణులు కార్లల్లో భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వంగా గీతావిశ్వనాథ్ పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో భారీగా మెడికల్ కళాశాలల్ని తీసుకొచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిదేనని, ఈ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ జీఓను తక్షణమే రద్దు చేసి, కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలని, అలా జరగని పక్షంలో విద్యార్థులతో కలిసి వైఎస్సార్‌సీపీ ఉద్యమిస్తుందని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రావుల మాధవరావు, గండేపల్లి బాబీ, వర్ధినీడి సుజాతా-శ్రీనివాస్, జ్యోతుల బాబులు, తలిశెట్టి వేంకటేశ్వరరావు, ముమ్మిడి శ్రీను, మాదిరెడ్డి దొరబాబు, అడపా రఘు, ఉలవల భూషణం, జవ్వాది వాడపల్లి, ఆనాల సుదర్శన్, పెదపాటి రాజేష్, పచ్చిమళ్ళ అప్పలరాజు, పెదపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : ఆరోగ్యం ప్రతీ ఒక్కరూ తగిన శ్రద్ధ వహించాలని కొత్తపల్లి, కొమరగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సుష్మ, రాజ్ కుమార్ అన్నారు. మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఉప్పాడ-2, కొండెవరం-2 గ్రామాల్లో సచివాలయాల వద్ద గురువారం స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10-19 సంవత్సరాల కౌమార బాలికలు, 20 సంవత్సరాల దాటిన మహిళలు ఆరోగ్య పరిస్థితులను బట్టి ఆరోగ్య పరీక్షలు అవసరం అవుతుందన్నారు. ఎటువంటి అనారోగ్య లక్షణాలు ఉన్నా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులను సంప్రదించి తగిన సూచనలు, సలహాలు పొందాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

1000 కోట్ల కుంకుమ లక్ష్యం



విశాలాంధ్ర - కాకినాడ : ఈనెల 22 నుంచి అక్టోబర్ 3 వరకు కాకినాడ శ్రీపీఠం లో మహా శక్తియాగం 2025 అనే మహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీనికి 1000 కోట్ల కుంకుమార్చన చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు శ్రీపీఠం పరిపూర్ణానంద స్వామి శుక్రవారం వెల్లడించారు. శ్రీపీఠంలో ఏర్పాటు చేసి మహాశక్తి యాగం గురించి దాని ఏర్పాట్లు గురించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. పరిపూర్ణానంద స్వామి మాట్లాడుతూ ఇది వరుసగా మూడవ మహాశక్తి యాగమని ఈ యాగంలో 100 కోట్ల కుంకుమార్చన పూర్తి చేయడంతో మొత్తం ఈ మూడింటితో కలిపి 300 కోట్ల కుంకుమార్చనను పూర్తి చేయనున్నామన్నారు. తాము వెయ్యి కోట్ల కుంకుమార్చన చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ నవరాత్రుల్లో భాగంగా ఉదయం 6 గంటలకు మొలకెత్తిన అంకురాలతో అమ్మవారి అర్చన చేస్తామని 10 గంటలకు కుంకుమార్చన సాయంత్రం 5 గంటలకు అమ్మవారి పూజా కార్యక్రమాలు దర్శనం భక్తులకు కల్పిస్తామన్నారు. అన్న ప్రసాదం నిమిత్తం సుమారు 70 కౌంటర్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. దాతలు అన్నప్రసాదానికి బియ్యం, కుంకుమార్చనకు కుంకుమ, హోమాలకు ఆవు నెయ్యిని సమర్పించాలని పరిపూర్ణానంద కోరారు.

చిత్ర కళాకారుడు అంజికి పురస్కారం

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన చిత్రకళాకారుడికి మేఘాలయ గవర్నర్ చేతులు మీదుగా పురస్కారం అందింది. భారతదేశపు ఈశాన్య ప్రాంతంలో అందమైన ప్రదేశాలతో కూడిన రాష్ట్రం మేఘాలయ. మేఘాలయరాజ్ భవన్‌లో జరిగిన 'ప్రజాడైరీ' మాసపత్రిక 25 వార్షికోత్సవ వేడుకల్లో వివిధ రంగాలలో పేరుపొందిన ప్రముఖులకు గవర్నర్ సిహెచ్ విజయ్ శంకర్ కళా పురస్కారాలు అందజేశారు. గత పది సంవత్సరాలుగా చిత్రకళా రంగంలో కాట్రేనికోనకు చెందిన అంజి అకొండి చేస్తున్న చిత్రకళా సేవలకు గుర్తింపుగా గవర్నర్ చేతులు మీదుగా కళా పురస్కార్ అందుకున్నారు. ఈ పురస్కారాలు అందుకున్న వారిలో చిత్రపరిశ్రమ నుండి ప్రముఖ సినీనటులు నటకిరీటి రాజేంద్ర ప్రసాద్, చిత్రకళా రంగం నుండి కళాసాగర్ ఎల్లపు ఉన్నారు. ప్రజా డైరీ వ్యవస్థాపకులు సురేష్ పాల్గొన్నారు. గవర్నర్ పురస్కారం అందుకున్న అంజి ఆకొండిను శుక్రవారం కాట్రేనికోన మండలంలోని పలువురు ప్రముఖులు అభినందించారు.

## ట్రాఫిక్ సమస్యపై పవన్ కల్యాణ్‌ను కలిసిన ఆనందరావు

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ముఖ్య కేంద్రంలో నిత్యం ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్య పై అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిశారు. ట్రాఫిక్ సమస్య నియంత్రణకు ఇప్పటికే రెండు వంతెనలు నిర్మించడం జరిగిందని, ఇంకా 6 వంతెనలు నిర్మించవలసిన అవసరం ఉందని, వెంటనే బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని ఎమ్మెల్యే ఆనందరావు కోరారు. ఆనందరావు విజ్ఞప్తిని పవన్ కళ్యాణ్ పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## ఉద్యోగులకు ఐఆర్ 30 శాతం ప్రకటించాలి : ఎంపీఎన్జీవో

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి 30 శాతం ప్రకటించాలని ఏపీఎన్జీవో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు చోటగిరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏలూరు జడ్పీ ఆవరణలో ఉన్న పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ భవనంలో ఏలూరు తాలూకా ఏపీ ఎన్జీజివో సంఘం కార్యవర్గ సమావేశాన్ని అధ్యక్షుడు గొన్నూరి శ్రీధర్ రాజు, కార్యదర్శి కప్పల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీఎన్జీజివో సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలతో ఉద్యోగుల పక్షాన పోరాడుతున్నామన్నారు. భవిష్యత్తులో ఉద్యోగుల పక్షాన మరింతగా పోరాడేందుకు సంఘాన్ని మరింత పటిష్టం చేసుకునేందుకు సభ్యత్వం నమోదు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. త్వరలోనే ఏలూరు తాలుకా యూనిట్ ఎన్నికలు నిర్వహి స్తామని తెలిపారు. ఉద్యోగులకి గత ప్రభుత్వం మొదలుకొని నేటి వరకు సరెండర్ లీవు నగదు మూడు ఆర్థిక సంవత్సరాల బకాయి, నాలుగు కరువు భత్యాలు, 12వ పే రివిజన్ కమిటీ ఏర్పాటు చేసి కమిటీ రిపోర్టు వచ్చే లోపు మధ్యం తర భృతి 30 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ విష యంలో తీవ్ర జాప్యం జరుగుతోందని దీని వలన ఉద్యోగులు, పెన్షనర్స్ ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారని అందువల్ల వెంటనే ప్రభుత్వం హెల్త్ కార్డులు జారీ చేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

### జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంది : డీఎస్పీ

ఏలూరు జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్న కారణంగా మెడికల్ కళాశాల వద్దకు నిరసన తెలిపేందుకు వైసీపీ నేతలను అనుమతించలేదని ఏలూరు డిఎస్పి డి. శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు. మెడికల్ కళాశాల వద్ద నిరసన తెలిపేందుకు వైసిపి నేతలు అనుమతి కోరగా అందుకు తాము అంగీకరించలేదని చెప్పారు. ఏలూరులోని ధర్నా చౌక్ వద్ద నిరసన తెలిపేందుకు అనుమతి ఇచ్చామన్నారు. అయినప్పటికీ వైసిపి నేతలు నిరసన తెలిపేందుకు ప్రయత్నించడం పట్ల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పి చెప్పారు.

# వైద్య కళాశాల ముట్టడి

విశాలాంధ్ర - అమలాపురం : జగన్ పాలనలో ప్రారంభించిన 17 వైద్య కళాశాలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు ధార దత్తం చేసేందుకు ప్రయత్నిస్తోందని దాన్ని విరమించే వరకు వైకాపా శ్రేణులు రాజీలేని పోరాటం చేస్తాయని అంబేద్కర్ కోనసీమ వైకాపా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం రంగాపురంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ ఇచ్చిన పిలుపుమేరకు అంబేద్కర్ కోనసీమ జిల్లా కాకినాడ జిల్లా శ్రేణులు వేలాదిగా తరలివచ్చి ప్రభుత్వ వైద్య కళాశాలను ముట్టడించారు. కళాశాల భవనాలపై వైకాపా జెడాలతో పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీలు చింతా అనురాధ, వంగా గీత విశ్వనాథ్, మాజీ శాసనసభ్యులు పొన్నాడ సతీష్ కుమార్, గొల్లపల్లి సూర్యారావు, పాముల రాజేశ్వరి దేవి, అమలాపురం ఇంచార్జ్ పినిపే శ్రీకాంత్, గన్నవరపు శ్రీనివాస్, పిల్లి సూర్య ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి పితాని బాలకృష్ణ, చెల్లుబోయిన శ్రీనివాస్, సంసాని బుల్లి నాని, పెన్మత్స చిట్టి రాజు, పాముల ప్రకాష్, కాశి బాలమునికుమారి, దేవరపల్లి గీత, కాశి రామకృష్ణ, దొమ్మేటి రాము, జడ్పీటీసీ గెద్దం సంపద రావు, బద్రి బాబ్జి, దంగేటి రాంబాబు, కుడుపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి : రమ్యలక్ష్మి

విశాలాంధ్ర - మండపేట : ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, తగిన జాగ్రత్తలు పాటించాలని అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ రమ్యలక్ష్మి అన్నారు. స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పేరిట ప్రత్యేక వైద్య శిబిరం శుక్రవారం రెండవ వార్డులో జరిగింది. అవార్డు కౌన్సిలర్ చిట్టూరి సతీష్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ రమ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహిళలు ఆరోగ్యం విషయంలో పాటించాల్సిన నియమ నిబంధనలను మహిళలకు తెలియపరిచారు. అలాగే పలు రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ రమ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజలంతా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా తాము అందుబాటులో ఉంటామని చెప్పారు. కమిషనర్ రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక శిబిరాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ, కుటుంబం బలపరిచే దిశగా వైద్యసేవలు అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ యరమాటి గంగరాజు, సచివాలయ అడ్మిన్ సంధ్యారాణి, హెల్త్ సూపర్వైజర్ ఎన్ అనంతలక్ష్మి, ఏఎన్ఎం కే లక్ష్మి, టీబీహెచ్ వీకే పావని, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఆక్వా రైతుల సమస్యలు ప్రభుత్వానికి నివేదిస్తా : కలెక్టర్

విశాలాంధ్ర - ఏలూరు: మత్స్యశాఖ, విద్యుత్తుశాఖ అధికారులు, కైకలూరు, ఉంగుటూరు, ఏలూరు, నిడమర్రు, తదితర మండలాలు ఆక్వా, చేపలు చెరువులు రైతులతో జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టరు సమావేశం నిర్వహించారు. కైకలూరు, ఉంగుటూరు, ఏలూరు, నిడమర్రు, తదితర మండలాలు ఆక్వా, చేపలు చెరువుల రైతులు తమసమస్యలు జిల్లా కలెక్టరుకు వివరించారు. మాకు అతి ప్రధాన సమస్య విద్యుత్తు సమస్య అని సర్‌చార్జి, ఎడిషన్‌చార్జి, అధిక మొత్తంలో బిల్లులు, వివిధ రకాలుగా ఇబ్బందులు ఉన్నాయని, చెరువులకు అప్రోచ్ రోడ్డులు నిర్మాణాలు జరగాలన్నారు. ట్రాన్సఫార్మర్ల ఏర్పాటుకు సబ్సిడీ ఇవ్వాలని అన్నారు. మోటర్ బోట్లు, టార్పాలిన్లు, తదితర ఆక్వా పరికరాలకు, మేతకు, సబ్సిడీలు ఇవ్వాలని, సోలార్ ప్లాట్లు ఏర్పాట్లుకు ప్రోత్సహించి సబ్సిడీ వచ్చేలా చూడాలన్నారు. ఆక్వా చెరువులకు నాణ్యమైన నీరు సరఫరా చేయాలన్నారు. ఆక్వా ఉత్పత్తులు మార్కెటు రేట్లు రైతులు నష్టపోకుండా ఉండేలా చూడాలన్నారు. మందులు ప్రభుత్వ లేబరేటరీ ద్వారా పరీక్షలు జరిపేలా చూడాలన్నారు. డ్రైనేజీ సిస్టమ్‌ను మెరుగుపరచాలని, ఎప్పటికప్పుడు పూడికతీత పనులు చేపట్టాలని జిల్లా కలెక్టరుకు రైతులు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా ఆక్వా, చేపలు చెరువులు రైతులు సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. జిల్లాలో 26,542 చెరువులు ఉన్నాయని, ఇంకను విలేజీ అగ్రికల్చర్ యాప్‌లో 8 వేలు ఎకరాలు చెరువులు నమోదు చేయవలసిన ఉందని, వారం రోజుల్లోగా పూర్తి చేయాలని మత్స్య శాఖ అధికారులకు ఆదేశించామని అన్నారు. చికెన్ వ్యర్థ పదార్థాలు ఉపయోగించే ఆక్వా రైతులను గుర్తించి వారి చెరువుల లైసెన్సులను రద్దు చెయ్యాలని, అటువంటి వాటిని తరలించే వాహనాలను సీజ్ చేసి, పోలీసు కేసు పెట్టాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా మత్స్య శాఖ డిడి బి. నర్సయ్య, విద్యుత్తు శాఖ యస్ఇ పి. సాల్మన్ రాజు, మత్స్య శాఖ సహాయ సంచాలకులు బి.రాజ్ కుమార్, యం.రవి కుమార్, ఆక్వా, చేపలు చెరువులు రైతులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైసీపీ ధర్నా

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : పేద ప్రజలకు వైద్య విద్య అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో వైసీపీ హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలో ప్రారంభించి సగానికి పైగా పూర్తి చేయడం జరిగిందని వైసీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు చెప్పారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ శుక్రవారం ఏలూరులో చలో మెడికల్ కళాశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి ఏలూరు పార్లమెంటు ఇంచార్జ్ కారుమూరు సునీల్, నియోజకవర్గాల ఇన్చార్జిలు మామిళ్ళపల్లి జయప్రకాష్, పుప్పాల వాసు బాబు, కంభం విజయరాజు, తెల్లం బాలరాజులతో పాటు భారీగా వైసిపి నాయకులు పాల్గొన్నారు. వైసీపీ నాయకులంతా పాత బస్టాండ్ ప్రాంతంలోని డిఎంహెచ్ఓ కార్యాలయ వద్ద ఉన్న మెడికల్ కళాశాలకు ఏలూరు జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరారు. అయితే మెడికల్ కళాశాల విద్యార్థులకు పరీక్ష జరుగుతుండడంతో మెడికల్ కళాశాల వద్దకు వైసీపీ నేతలు వెళ్లి నిరసన తెలిపేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. వైసిపి నేతలను పార్టీ కార్యాలయం వద్ద నిలుపుదల చేశారు. దీంతో పాత బస్టాండ్ ప్రాంగణం అంతా గందరగోళ వాతావరణం నెలకొంది. ఏలూరు డి.ఎస్.పి డి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏలూరు వన్ టౌన్ సిఐ సత్యనారాయణ, టూ టౌన్ సీఐ అశోక్ కుమార్, మహిళ పీఎస్ సుబ్బారావు, ట్రాఫిక్ లక్ష్మణరావు, పెదవేగి సీఐ రాజశేఖర్ పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. దీంతో వైసీపీ నేతలు జిల్లా పార్టీ కార్యాలయానికి సమీపంలో ఉన్న సిఎస్ఐ పాఠశాల వద్దే తమ నిరసన వ్యక్తం చేశారు.

### ఎమ్మెల్యే బడేటి కార్యాలయం వద్ద టీడీపీ నేతలు సిద్ధం

ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి క్యాంప్ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ నేతల సైతం భారీగా చేరుకోవడంతో పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణకు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అక్టోబరు 1నుంచి తిరుపతికి విమాన సర్వీసు

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : రాజమండ్రి విమానాశ్రయం నుంచి ఇప్పటికే దేశంలోని ప్రధాన నగరాలకు విమాన సర్వీసులు అందుబాటులోకి రాగా, తాజాగా ఎంపీ పురందేశ్వరి చొరవతో తిరుపతికి విమాన సర్వీసు అక్టోబర్ 1 నుంచి ప్రారంభం కానుంది. ఈ విమాన సర్వీసు వారానికి మూడు రోజులు ఉంటుంది. ఈ క్రమంలో ఏటిఆర్ 72 విమానం తిరుపతిలో 7.40కి బయలుదేరి 9.25కి రాజమండ్రికి చేరుకుంటుంది. తిరిగి రాజమండ్రి నుంచి 9.50 గంటలకు బయలుదేరి 11.15కి తిరుపతి చేరుకుంటుంది. తదుపరి ప్రక్రియ కోసం ఎయిర్ లైన్స్ బృందం రాజమండ్రి వస్తోందని ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఎన్.కె.శ్రీకాంత్ తెలిపారు.

## నేడు నగరంలో నీటి సరఫరా బంద్

విశాలాంధ్ర - రాజ మండ్రి సిటీ : రాజ మహేంద్రవరం నగరపాలక సంస్థ ప్రధాన మంచినీటి సరఫరా విభాగంలో 600ఎంఎం పి యస్ సి పైప్ లైన్ మరమ్మత్తుల పనులు చేపడుతున్న నేపధ్యంలో నగరంలోని 1, 2, 3, 4, (9, 10, 11, 12), 36, 37, 42, 43, 44, 48, 50 డివిజన్లలో ఈనెల 20న ఉదయం, సాయంత్రం నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపి వేయడం జరుగుతుందని సంబంధిత అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో రాజేంద్రనగర్, సుబ్బారావుపేట, నెహ్రూనగర్, తదితర ప్రాంతాలలో త్రాగునీరు సరఫరా ఉండదని, తిరిగి ఈనెల 21న యధావిధిగా నీటి సరఫరా పునఃప్రారంభిస్తామని, అంతవరకు సదరు ప్రాంతాలకు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందని, కనుక ప్రజ లంతా అవసరమైనంత నీటిని నిల్వ చేసుకోవలసిందిగా విజ్ఞప్తి వారా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రజలు వాటర్ ట్యాంకర్ల కోసం వాటర్ సప్లై అసిస్టెంట్ ఇంజినీర్ 9849908350ని సంప్రదించవచ్చునన్నారు.

## మహిళా కారాగారం సందర్శన

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ సభ్యురాలు ఎస్. విజయ భారతి శుక్రవారం ప్రత్యేక మహిళా కారాగారాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఆమెతో పాటు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ డిప్యూటీ రిజిస్ట్రార్ ఇంద్రజిత్ కుమార్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు కారాగారంలో ఉన్న ప్రతి బ్యారక్ ను సందర్శించి రిమాండ్ ముద్దాయిలు, ఖైదీలతో ముఖాముఖిగా సంభాషించారు. అనంతరం కారాగా రంలో ఉన్న జనరల్ కిచెన్, హాస్పిటల్, బేకరీ, ఖైదీల బ్యారక్స్, పిల్లల క్రచ్, ఆర్.ఎం. ప్లాంట్‌లను తనిఖీ చేసారు. అనంతరం ఖైదీలు, ముద్దాయిలతో ముఖాముఖి మాట్లాడి వారి సదుపాయాలను, కేసు వివరాలు, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఖైదీల రోజువారి ఆహారాన్ని రుచి చూసి, కారాగారంలోని పచ్చదనం, పరిశుభ్రతలను ప్రశంసిం చారు. ఖైదీలతో సంభాషిం చిన తర్వాత ఖైదీలందరు చాలా క్రమశిక్షణగా, ఆనందంగా, ఆరోగ్యంగా ఉన్నార న్నారు. జైలు సూపరింటెండెంట్ సి.ఎచ్. వసంతకుమారి, ఇందిరా భారతి రాయ్, పి. పావని., కె. సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వాజోనైజేషన్‌ను కచ్చితత్వంతో చేపట్టాలి

**కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**విశాలాంధ్ర -భీమవరం:** ఆక్వాజోనైజేషన్ నిర్ణయంలో కచ్చితత్వంతో కూడిన ప్రతిపాదనలను సిఫార్సు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత కమిటీలను ఆదేశించారు. శుక్రవారం భీమవరం కలెక్టరేట్ వశిష్ఠ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఆక్వా జోనైజేషన్ ప్రకటన కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. గ్రామ, మండల కమిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆక్వా జోనైజేషన్ కు ప్రతిపాదించిన నివేదికలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి మార్పులు, చేర్పులు, తిరస్కరణకు గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో 1,07,635.7 ఎకరాలలో ఆక్వా విస్తీర్ణం ఉందని, దీనికి అదనంగా 24,927.16 ఎకరాల విస్తీర్ణాన్ని ఆక్వా జోనైజేషన్ సర్వే ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. ఇప్పుడు ప్రస్తుతం జిల్లాలో 1,32,562.9 ఎకరాల ఆక్వా సాగు విస్తీర్ణం ఉందని తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన ఆక్వా జోనైజేషన్ సర్వేలో 24,927.16 ఎకరాలను, దీనికి అదనంగా సాగుకు పనికిరాని, లోతట్టు ప్రాంతంలో ఉన్న, నీటి ముంపు గురవుతున్న సాగు భూములలోని 6,379.97 ఎకరాలను ఆక్వా జోనైజేషన్ సర్వేలో గుర్తించడం జరిగిందని తెలిపారు. సర్వేలో గుర్తించిన మొత్తం 31,307.13 ఎకరాల విస్తీర్ణాన్ని ఆక్వా జోనైజేషన్ గా ప్రకటించడానికి జిల్లావ్యాప్తంగా 250 గ్రామ సభలను ఏర్పాటుచేసి ఆమోదించినట్టు తెలిపారు. గ్రామ, మండల కమిటీల ప్రతిపాదనలను, గ్రామసభల ఆమోదంతో జిల్లా కమిటీ ముందు ఉంచిన 31,307.14 ఎకరాల విస్తీర్ణాన్ని నేడు నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదిస్తూ ప్రకటించడం జరిగిందన్నారు. ఈ ప్రతిపాదనలను రాష్ట్రస్థాయి కమిటీకి సిఫారసు చేస్తూ పంపడం జరుగు తుందని తెలిపారు. ఇవే కాకుండా జిల్లాలో 9,855.31 ఎకరాల విస్తీర్ణాన్ని ఆక్వా జోనైజేషన్ సర్వేలో కమిటీ సభ్యులు వివిధ కారణాలతో తిరస్కరించడం జరిగిందని తెలిపారు.

వీటిని తిరిగి గ్రామ, మండల కమిటీలు పునఃపరిశీలన చేసి మార్పులు, చేర్పులను జిల్లా స్థాయి కమిటీ ముందు ఉంచడానికి మరో అవకాశాన్ని ఇవ్వడానికి ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగింది తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, కమిటీ కన్వీనర్ మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ ఎ.నాగరాజు, గణపవరం, నరసాపురం, భీమవరం – 1, 2 మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఆర్ వి ఎస్ ప్రసాద్, ఎల్ ఎల్ ఎన్ రాజు, సిహెచ్ రాంబాబు, ఎన్.వెంకటేశ్వరరావు, జిల్లాస్థాయి కమిటీ సభ్యులు, రైతులు పి.వి రామరాజు, తులసి రాంబాబు, కె.కృష్ణం రాజు, ఆక్వా కల్చర్ ఫార్మర్స్ ప్రతినిధి సుబ్బరాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా అటవీ శాఖ అధికారి ఆశ కిరణ్, పొల్యూ షన్ కంట్రోల్ బోర్డ్ అధికారి వెంకటేశ్వరరావు, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ శాఖల అధికారులు, ఫిషరీస్ డెవలప్మెంట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్‌ను కలెక్టర్ తనిఖీ

**విశాలాంధ్ర -ఏలూరు:** స్థానిక జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్ల గోడౌన్ ను శుక్రవారం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈవిఎం గోడౌన్ వద్ద సిసి కెమెరాలతో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం యంత్రాలు బి.యులు, సియులు, వివిప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశించారు. అనంతరం పరిశీలన రిజిస్టరులో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంతకం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖీలో భాగంగా ఈవిఎం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవిఎం గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించామన్నారు. ఎప్పటి కప్పుడు గొడౌన్ క్షుణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తున్నామన్నారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జిల్లా కలెక్టరు వెంట డిప్యూటీ సిఇఓ, స్టేట నోడల్ ఆఫీసరు ఫర్ ఈవిఎమ్స్ ఆంజనేయులు, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, కో-ఆర్డినేషన్ సూపరింటెండెంటు కె.చల్లన్నదొర, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు ఎస్.రాధాకృష్ణ, వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు అచ్యుత బాబు(టిడిపి), స్టాలిన్ (వైఎస్ఆర్ సిపి), నెరుసు నెలరాజు (బిజెపి), కె.అంబేద్కర్ (బిఎస్పీ), సత్యనారాయణ,ఆదిమూర్తి (సిపిఎం), తదితరులు ఉన్నారు.

## అంగీకార్- 2025 విజయవంతం చేయాలి

**జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య**

**విశాలాంధ్ర -భీమవరం:** అంగీకార్- 2025 ప్రచార అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అంతట విస్తృతంగా నిర్వహించాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన – అర్బన్ 2.0లో భాగంగా "అంగీకార్- 2025" ప్రచార కరపత్రాన్ని జిల్లా కలెక్టరేట్ హౌసింగ్ కార్యాలయంలో హౌసింగ్ జిల్లా అధికారి జి.పిచ్చయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ పిఎంఎవై – అర్బన్ 2.0 పథకం ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా "పిఎంఎవై దివస్"ను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి సెప్టెంబర్, అక్టోబర్ నెలలను "హౌసింగ్ నెలలుగా" జరుపుకుంటున్నాయని తెలిపారు. ఈ రెండు నెలల కాలంలో అంగీకార్-2025 ప్రచార అవగాహనా కార్యక్రమం విస్తృతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. అంగీకార్ 2025 లో పి.ఎం ఆవాస్ మేళా – షెల్టర్ కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి దశ సెప్టెంబర్ 17 నుండి సెప్టెంబర్ 27 వరకు, రెండవ దశలో సెప్టెంబర్ 18 నుండి అక్టోబర్ 31 వరకు నిర్వహిస్తారని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో పీఎంఎవై అర్బన్ 2.0 పథకం లబ్ధిదారులకు పథకం ప్రయోజనాలను తెలియజేయడం, పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన ఉచిత విద్యుత్ పథకం ప్రయోజనాలను లబ్ధిదారులకు వివరించడం, కొత్తగా నిర్మించిన ఇళ్లలో గృహప్రవేశాలు నిర్వహించడం, ప్రజలకు వివిధ అవగాహన కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సి.ఎల్.టి.సిలు ఎస్.సరళ, ఎన్.శ్యామ్ కిషన్, పి.విజయ బాబు, వర్క్ ఇన్స్పెక్టర్లు ఎం.మురళీధర్, ఎం.సతీష్, ఐటి మేనేజర్ టిసిఎస్ భూషణం, ఎపిహెచ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాణా సంచా దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

**విశాలాంధ్ర-ఏలూరు:** దీపావళి పండుగ సందర్భంగా ఏలూరు రెవిన్యూ డివిజన్ పరిధి లోని మండలాలల్లో తాత్కాలికంగా దీపావళి బాణా సంచా దుకాణాల ఏర్పాటుకు తాత్కాలిక లైసెన్స్ కొరకు అక్టోబర్, 12వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుతో పాటు దరఖాస్తుదారుని ఆధార్ కార్డు, పాన్ కార్డు, చలానా ఒరిజినల్, ధరఖాస్తుదారుడు తప్పని సరిగా జిఎస్టీ చెల్లించి సదరు రసీదును జత పరచాలన్నారు. సదరు లైసెన్స్ మంజూరు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిబంధనల ననుసరించి లైసెన్స్ లు మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## సహచట్టంతో అవినీతి నిర్మూలన

**విశాలాంధ్ర-లింగపాలెం:** సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పిస్తూ ధర్మాజీగూడెం వ్యవసాయ శాఖ సహకార సంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాచార హక్కు చట్టం

అవినీతిని నిర్మూలించడానికి ఆయుధంగా పనిచేస్తుం దని ఈ సందర్భంగా వ్యవసాయ సహకార సంఘ చైర్ పర్సన్ నిమ్మగడ్డ సుధ, సహకార సంఘ కార్యదర్శి ప్రకాశరావు తెలిపారు. ప్రభుత్వ శాఖల చేస్తున్న పనితీరును ఈచట్టం ద్వారా తెలుసుకోవచ్చని వీరు తెలిపారు.ప్రతి పౌరుడు సహచట్టం విధులను తెలుసుకొని బాధ్యతగా అమలు చేయాలని కోరారు. సమాచార హక్కు ప్రతి పౌరుని ప్రాథమిక హక్కని వివరించారు. ఈ సందర్భంగా ప్రదర్శన నిర్వహించారు.

## విద్యుత్ ఉద్యోగుల నిరాహారదీక్ష

**విశాలాంధ్ర -భీమవరం:** అపరిష్కృత సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా భీమవరం విద్యుత్ ఎస్.ఇ కార్యాలయం వద్ద విద్యుత్ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి విద్యుత్ జెఏసి నాయకులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఉన్న అన్ని ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, పెండింగ్ డిఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, జూనియర్ లైన్ మేన్ గ్రేడ్ -2 లను విద్యుత్ సంస్థలో పూర్తిగా విలీనం చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులేషన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జేఏసీ చైర్మన్ ఎం.రమేష్, జేఏసీ కన్వీనర్ వి.రాము, వి.నాగేశ్వరరావు, భీమవరం డివిజన్ జేఏసీ చైర్మన్ ఆరేటి నాగ మురళి కృష్ణమూర్తి, ఎం. శ్రీనివాసరాజు, కన్వీనర్ పి.శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## భద్రతకు భరోసా పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ పథకాలు

**విశాలాంధ్ర - బుట్టాయిగూడెం :** పోస్ట్ ఆఫీస్(తపాలా) సేవింగ్స్ పథకాలు లాభాలతో పాటు, భద్రతకు భరోసా ఉంటుందని జంగారెడ్డిగూడెం తపాలా శాఖ అసిస్టెంట్ సూపరింటెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ కె.శ్రీనివాస్ అన్నారు. బుట్టాయగూడెం సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో బూసరాజు పల్లి, కొమ్ముగూడెం తదితర గ్రామాలలో శుక్రవారం ఏఎస్పీ ఆధ్వర్యంలో తపాలా శాఖ సిబ్బంది తపాలా శాఖ సేవింగ్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ తపాలా శాఖ పొదుపు పథకాల్లో సేవింగ్స్ ఖాతా, రికరింగ్ డిపాజిట్, గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, డోర్ స్టెప్ బ్యాంకింగ్ (మీ ఇంటి వద్దనే తపాలా బ్యాంకింగ్ సేవలు), ఐపిపిబి అకౌంట్, తదితర తపాలా సేవలను గురించి వివరించారు. యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, ఏఈపిఎస్ లు,, పథకాల ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరణాత్మకంగా చెప్పారు. ప్రతి

గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ లలో ప్రజలకు అతి త్వరగా, అత్యుత్తమ సేవలు అందించే లక్ష్యంతో సిబ్బంది పని చేస్తున్నారని ఏఎస్పీ శ్రీనివాస్ వివరించారు. అత్యుత్తమ భద్రత కలిగిన పోస్ట్ ఆఫీస్ పథకాలను ఉపయోగించు కొని ప్రజలు ఆర్థిక ప్రయోజనాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బుట్టాయి గూడెం సబ్ పోస్ట్ మాస్టర్ ఉమేష్, పోస్ట్మాన్ రామకృష్ణ, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు ఎస్ ఏ ఐ బాజీ, షేక్ రఫిక్, ప్రణయ్, ప్రవీణ్, ప్రసన్న, ప్రసాద్, హర్ష, ప్రియాంక, దివ్య, నవ్య మహంతి, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

**విశాలాంధ్ర - అగిరిపల్లి:** ఆగిరిపల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల విద్యార్థుల మధ్య ఆటల పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమాన్ని మండల ఎంఈఓ 1 ఏబేలు, ఎంఈఓ 2 ఆనంద్ కుమార్ రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు.ఈ పోటీలలో ఆగిరిపల్లి మండల నలుమూలల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి. పుష్పలత తెలియ జేశారు. పోటీలు బాలబాలికలకు విడివిడిగా అండర్ 17, అండర్ 14 విభాగాలలో నిర్వహించినట్లు తెలిపారు. వాలీబాల్, కోకో, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, యోగ, అథ్లెటిక్స్ వంటి 7 విభాగాలలో పోటీలు నిర్వహించారు. అండర్ 17 వాలీబాల్ బాయ్స్ విభాగంలో ఈదర జడ్పీహెచ్ ప్రథమ స్థానం ఆగిరిపల్లి జడ్పీహెచ్ ద్వితీయ స్థానం సాధించారు. వాలీబాల్ సీనియర్ గర్ల్స్ విభాగంలో ఆగిరిపల్లి జడ్పిహెచ్ బాలికలు విజయం సాధించారు. వాలీబాల్ అండర్ 14 బాలుర విభాగంలో ఆగిరిపల్లి జడ్పీహెచ్ ప్రథమ స్థానం, వాలీబాల్ అండర్ 14

బాలికల విభాగంలో ఆగిరిపల్లి జడ్పీహెచ్ ప్రథమ స్థానం సాధించాయి. అలాగే కోకో బాలికల విభాగంలో ఈదులగూడెం హైస్కూల్ ప్రథమ స్థానం బాలుర విభాగంలో సురవరం ప్రథమ స్థానం సాధించాయి కబడ్డీ బాలుర విభాగంలో ఆగిరిపల్లి జడ్పీహెచ్ఎస్... విజయం సాధించి ఆగిరిపల్లి మండల ఓవరాల్ ఛాంపియన్షిప్ ఆగిరిపల్లి జడ్పీహెచ్ఎస్ సాధించి విజయ కేతనం ఎగరవేసింది. పోటీలను ఆగిరిపల్లి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయిని పుష్పలత ప్రారంభించగా మండల ఇన్చార్జి ఎన్. శివ నాగేంద్రరావు, ఎన్. సుగుణరావు ఎన్. ఉమ మహేశ్వరి, హర్ష నాగేశ్వరరావు, అన్నపూర్ణ, తాజుద్దీన్, సుభాని తదితర వ్యాయామ ఉపాధ్యాయులు విజయవంతంగా నిర్వహించారు.